APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 23 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 311 | పేజీలు : 12 | వెల : 5/-



నీట్ లీక్‌పై రాజకీయాలు తగవు

2లో



## సిసిఐ పునరుద్ధరణపై మీ వైఖరేంటి?

- జిల్లా అభివృద్ధికి సిమెంట్ ఫ్యాక్టరీ అతి ముఖ్యం
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేత కెటిఆర్ లేఖ

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి సీసీఐ పునరుద్ధరణ కీలకమని.. రూ.250 కోట్ల రాష్ట్ర వాటాతో పునరుద్ధరణ సాధ్యమేనని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే జాప్యానికి కారణమన్న కేటీఆర్ సీసీఐ పునరుద్ధరణపై రేవంత్ ఇచ్చిన హామీలను

మిగతా 2వ పేజీలో...



## కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు



- లోక్‌భవన్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం
- గాంధీభవన్ ముట్టడికి బిజెపి నేతల దూకుడు
- నగరంలో పలువురు కాంగ్రెస్, బిజెపి నేతల అరెస్ట్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

కాంగ్రెస్, బీజేపీ ఆందోళనలతో బుధవారం హైదరాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లోక్‌భవన్ ముట్టడికి పిలుపునివ్వగా, మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట కాంగ్రెస్ చేపట్టిన నిరసనను ఖండిస్తూ బీజేపీ నాయకులు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో ఇరువర్గాలు ముట్టడికి బలయుదేరడంతో పాటు పరస్పర దాడులకు తెగించారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాహుల్‌గాంధీ అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న నిరసనలతో నాంపల్లి బీజేపీ కార్యాలయం దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ ఆఫీస్ ముట్టడికి కాంగ్రెస్ నేతలు యత్నించారు. కాంగ్రెస్ నేతలు రాకుండా బీజేపీ నేతలు కర్రలతో అడ్డుకున్నారు. మరోపక్క.. రాజ్‌భవన్ ముట్టడికి యత్నించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు నాంపల్లి పీఎస్‌కు తరలించారు. కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి నాంపల్లి పీఎస్‌కు చేరుకున్నారు. ఖైరతాబాద్‌లో కూడా కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. నెక్లెస్ రోడ్డులోని ఐమాక్స్ సమీపంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం దగ్గరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లోక్ భవన్

మిగతా 2వ పేజీలో...

# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు



- ఒక్క దాంట్లో కూడా దోషులను తేల్చలేదు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే
- మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహుల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడుతున్నారని, ఇది సహేతుకమైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్‌కు నిరసన

- కొడంగల్‌లో రేవంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సిఎం డిమాండ్

2లో





## చలో సంసద్‌పై పోలీసుల లాఠిన్యం

### అత్యవసర చర్చకు సుప్రీం తిరస్కరణ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

కాక్రోచ్ జనతాపార్టీ 'చలో సంసద్' మార్చ్‌లో భాగమైన నిరసనకారులపై పోలీసు లాఠీఛార్జ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే.. దాని అత్యవసర విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని.. అలాగే పిటిషనర్ కూడా తన

మిగతా 2వ పేజీలో...

## మూడోరోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం

- విపక్షాల నిరసనలతో హోరెత్తిన సభ
- నల్ల చొక్కాలతో పార్లమెంట్ ముందు విపక్షాల నిరసన



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

వరుసగా మూడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలపై చర్చకు పట్టుబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోలం నెలకొన్నది. దీంతో రెండు సభలు 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ చేపట్టాలని లోక్‌సభలో విపక్షాలు డిమాండ్ చేశాయి. సభను ఆర్డర్‌లోకి తెచ్చేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. కానీ ఫలితం కనిపించలేదు. ప్రశ్నోత్తరాల సమయం జరిగే రీతిలో విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యపైన అయినా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కానీ విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. నినాదాలు

మిగతా 2వ పేజీలో...



## అవినీతిలో ఆణిముత్యం!

- రెడ్కో డీఈ ముత్యం వెంకటరమణ అరెస్ట్
- సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తెలంగాణ రెడ్కో డీఈ ముత్యం వెంకటరమణను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. సోదాల అనంతరం ఆస్తులను స్వాధీనం చేసుకుని

మిగతా 2వ పేజీలో...

# రాష్ట్రంలో కరెంట్ కోతలే లేవు!

- 'ఎల్ నినో' షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ
- వర్షాకాలంలోనూ 16,500 మెగావాట్ల పీక్ డిమాండ్
- నిరంతరాయంగా 2 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా
- దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ ఆంబ్యులెన్స్'
- ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష




**హన్మకొండ, నీలగిరివార్త :**

'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందన్నారు. అయినప్పటికీ, విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగు తున్నామన్నారు. హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై ఉప ముఖ్యమంత్రి విక్రమార్క సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు

మిగతా 2వ పేజీలో...



## కరీంనగర్‌లో ఘరానాదొంగలు

- అర్ధరాత్రి వేళ నగరంలో బీభత్సం
- వృద్ధుడిని, మహిళలను కట్టేసి నగదు, నగలు దోపిడీ

**కరీంనగర్, నీలగిరివార్త :**

కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్ ప్రాంతంలో అర్ధరాత్రి ఘోర దారి దోపిడీ కలకలం రేపింది. ఆయుధాలతో, ముసుగులు ధరించి ఇంట్లోకి ప్రవేశించిన ముఠాసభ్యులు కుటుంబ సభ్యులను కత్తులు, తుపాకులతో బెదిరించి, విచక్షణారహితంగా దాడి చేసి భారీగా సొత్తును దోచుకెళ్లారు. అర్ధరాత్రి దాదాపు

మిగతా 2వ పేజీలో...

## పొగాకు రైతులను పట్టించుకోని బాబు

- మొద్దునిద్ర పోతున్న ప్రభుత్వాన్ని తట్టి లేపాల్సిందే
- మద్దతు ధరలు దక్కక పోవడంతో రైతులకు నష్టం
- మా ప్రభుత్వ హయాంలో 3వేల కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్
- త్వరలోనే గోదావరి జిల్లాల్లో సమస్యలు తెలుసుకుంటా
- పొగాకు రైతులకు అండగా ఉంటానని వైఎస్ జగన్ హామీ



**అమరావతి, నీలగిరివార్త :**

ధరల సంక్షోభంతో తల్లడిల్లుతున్న పొగాకు రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు 10 రోజుల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని లేపడం సులభం. కానీ నిద్ర నటిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని లేపాలంటే మరింత గట్టిగా ఒత్తిడి తీసుకురావాల్సిందే. రైతులకు శాశ్వతంగా మంచి జరగాలంటే ప్రజా ప్రభుత్వం రావాల్సిందే. అయితే అప్పటివరకు రైతుల సమస్యలను వదిలిపెట్టకుండా ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తాం అని అన్నారు. బుధవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పొగాకు రైతులతో వైఎస్ జగన్ నిర్వహించిన సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా పొగాకు రైతులతో నిర్వహించిన సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. పొగాకు రైతులకు అండగా నిలవడం నా బాధ్యత. అందుకే వచ్చే వారం లేదా పది రోజుల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తానని అన్నారు. మా ప్రభుత్వ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు దాదాపు రూ.3,000 కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేశాం. ఐదేళ్లలో పంటల కొనుగోళ్లు, మార్కెట్ జోక్యం కోసం రైతుల తరఫున సుమారు రూ.7,800 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి రైతుభరోసా కేంద్రాన్ని వ్యవసాయ ధరల పర్యవేక్షణ కేంద్రంగా మార్చాం. ప్రతి పంటకు కనీస గిట్టుబాటు

మిగతా 2వ పేజీలో...

## భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి

- ప్రధాని మోడీని ఆహ్వానించిన ఏపీ సిఎం చంద్రబాబు
- సుమారు 30 నిముషాలు వివిధ అంశాలపై చర్చ
- పలువురు కేంద్రమంత్రులతోనూ బాబు వరుస భేటీలు
- గోదావరి, కావేరీ అనుసంధానంపై చర్చలు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు సమాచారం. బుధవారం చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ ప్రధానిని కలిశారు. ప్రధానితో చంద్రబాబు భేటీ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. టీడీపీ ఎంపీ అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం ఉన్న స్థానిక ఎంపీ

మిగతా 2వ పేజీలో...

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

## సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన పొంగులేటి



హైదరాబాద్, నీలగిరివార్త: పేదవాడి ఆత్మగౌరవమైన సొంత ఇంటి కలను మేం నెరవేరుస్తున్నామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను ఆయన స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రజల బాధలు వినడానికి ఎలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 7.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. గతంలో హైదరాబాద్ వంటి నగరంలో సొంత ఇల్లు కలగానే ఉండేది. అప్పట్లో డబుల్ బెడ్ రూమ్ అంటూ మాయ మాటలు చెప్పి మోసం చేశారు. మేం హైదరాబాద్‌లో ఎకరం రూ.200 కోట్లు ఉన్నా.. ప్రజల సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నాం. నగర ప్రజలు ఇళ్ల కోసం 'మీసేవ'లో అప్లై చేసుకోవాలి. గతంలో చేసిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని పొంగులేటి తెలిపారు.

# కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్‌కు నిరసన

- కొడంగల్‌లో రేవంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీఎం డిమాండ్

వికారాబాద్, నీలగిరివార్త : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తదితరుల అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కొడంగల్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీలో నిన్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ కొడంగల్‌లోని అంబేద్కర్ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... నీట్ ప్రశ్నపత్రాలను పల్లీబఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, ప్రజా ఆందోళనలు పరిగణనలోకి తీసుకుని ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రాలు అమ్ముకున్న వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టాలన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ధర్మేంద్రప్రధాన్ చెలగాటం ఆడారు. ఈ దేశం కోసం రక్తం చిందించడంలో రాహుల్ గాంధీ మొదటివారు కాదు.. చివరివారూ కాదు. ఆనాడు మహాత్మాగాంధీ తెల్లదొరలతో కొట్లాడి దేశానికి స్వాతంత్య్రం తెచ్చారు. గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు మీరు అంటూ భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర



ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు.

# నీట్ లీక్‌పై రాజకీయాలు తగవు

## లోతైన చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది: నడ్డా



న్యూఢిల్లీ, నీలగిరివార్త : నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంటు వేదికగా లోతైన చర్చకు తాము సిద్ధమేనని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. పేపర్ లీక్ అంశం, విద్యార్థుల నిరసనలతో రాజకీయాలు వద్దని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని అన్నారు. విద్యార్థుల డిమాండ్స్, సమస్యలతో రాజకీయం చేసి లాభం పొందేందుకు ప్రయత్నించడం తగదని మంత్రి జేపీ నడ్డా అన్నారు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీక్ ఉదంతాలపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించట్లేదని మంత్రి నడ్డా ప్రశ్నించారు. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని అన్నారు. కేవలం ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లోని అంశాలనే ఎందుకు ఎంచుకుంటున్నారని అన్నారు. 150 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయన్న రాహుల్ గాంధీ ఆరోపణపై కూడా మంత్రి స్పందించారు. ప్రతి కేసుపై దర్యాప్తు చేసేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని అన్నారు. 'ఈ ఆరోపణలపై దర్యాప్తు జరగాలి. మాది బాధ్యతగల ప్రభుత్వం. కాబట్టి, అన్ని కేసులపై దర్యాప్తు చేసి నిజానిజాలను ప్రజల ముందు ఉంచుతాము' అని నడ్డా అన్నారు.

# అవినీతిలో ఆణిముత్యం!

.. మొదటిపేజీ తరువాయి



అరెస్ట్ చేస్తు న్నట్లు ప్రకటించారు. మాదాపూర్‌లోని డీఈ ఇల్లు సహా 8 ప్రాంతాల్లో బుధవారం ఉదయం నుంచి సోదాలు చేశారు. ఆయనకు శేరిలింగంపల్లి, కూకట్‌పల్లిలో నాలుగు ప్లాట్లు, కూకట్‌పల్లిలో మూడంతస్తుల వాణిజ్య భవనం, గుట్టల బేగంపేటలో ఐదంతస్తుల భవనం ఉన్నట్లు గుర్తించారు. ఇంట్లో 2.09 కిలోల బంగారం, 3 కార్లు, బ్యాంకు ఖాతాల్లో రూ.52.02 లక్షలున్నట్లు తేలింది. ఆయన భార్య పేరుపై నాలుగు కన్‌స్ట్రక్షన్ కంపెనీలు ఉన్నట్లు గుర్తించారు. ఆ సంస్థలు 10 అపార్ట్‌మెంట్లను నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.27.65 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లిలో 4 ప్లాట్లు, అంజనేయనగర్‌లో జీ ప్లస్-3 కమర్షియల్ భవనం, గుత్తాల బేగంపేట్‌లో జీ ప్లస్-5 కమర్షియల్ భవనాలు ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఆయన భార్య పేరుతో నమోదైన నాలుగు నిర్మాణ సంస్థల ద్వారా భారీ పెట్టుబడులు పెట్టినట్లు దర్యాప్తులో తేలిందని ఏసీబీ వెల్లడించింది. అంజనేయనగర్, మూసాపేట్ ప్రాంతాల్లో 10 అపార్ట్‌మెంట్లు నిర్మించినట్లు, వాటి నిర్మాణ విలువ సుమారు రూ.20 కోట్లుగా అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. సోదాల్లో బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.52.02 లక్షల నగదుతో పాటు 2,094 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. కియా, మహీంద్రా, బలెనో కార్లు సహా మూడు వాహనాలు, సుమారు రూ.30 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, 19 విదేశీ మద్యం సీసాలు, ఒక ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వెంకట రమణ 2019లో రూ.25 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ ట్రాప్‌లో చిక్కుకున్నారని, ఆ కేసులో ఇప్పటికే ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. అప్పట్లో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం విలువను కూడా కలుపుకుంటే ఆయనకు సంబంధించిన మొత్తం అక్రమ ఆస్తుల విలువ రూ.28.14కోట్లకు చేరిందని ఏసీబీ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనను కోర్టులో హాజరుపరిచి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో ఘరానాదొంగలు

.. మొదటిపేజీ తరువాయి

12:30 గంటల సమయంలో, ఇంట్లో ఉన్న వృద్ధుడైన యజమాని తన కొడుకులు ఎవరైనా వచ్చారన్న భావనతో తలుపు తీశాడు. వెంటనే ముసుగులు ధరించి లోపలికి చొరబడ్డ దుండగులు అతనిపై దాడి చేశారు. వృద్ధుడిని తాళ్లతో బంధించి, ముక్కు నుంచి రక్తం వచ్చేలా దారుణంగా చితకబాదారు. ఆ తర్వాత ఇంట్లోని ముగ్గురు మహిళలను పిస్టళ్లు, కత్తులతో బెదిరించి, బట్టలు, కాళ్లకు-చేతులకు ఓణీలతో కట్టేసి తీవ్రంగా భయాందోళనకు గురిచేశారు. లోపల విధ్వంసం సృష్టించిన దొంగలు, పెనుగులాట మధ్య ఇంట్లోని బంగారంతో పాటు సుమారు రూ.50 లక్షల కంటే ఎక్కువ నగదును దోచుకెళ్లారు. ఆ తర్వాత, ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న రెండు బైకులను కూడా దొంగిలించి పరారయ్యారు. బైపాస్ నుంచి మానేరు బ్రిడ్జి మీదుగా వరంగల్ వైపు పారిపోయినట్లు పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రాథమికంగా గుర్తించారు. దుండగులు లోపలికి రాగానే నోరు విప్పవద్దని బెదిరించారని బాధితురాలు తెలిపారు. తమ వద్ద ఉన్న రివాల్వర్లు, కత్తులు చూపిస్తూ తమను కాళ్లు, చేతులు కట్టేసి హింసించారని, ఇంట్లోని బంగారం, పైసలన్నీ పట్టుకెళ్లారని కన్నీటిపర్యంతమయ్యారు. దొంగలు హిందీ మాట్లాడారని, వారి వద్ద నకిలీ పిస్టల్ సహా ఇతర ఆయుధాలు ఉన్నాయని బాధితులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, క్లూస్ టీమ్‌లతో సహా సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. దీనిపై కరీంనగర్ టౌన్ డిసిపి వెంకటరమణ మాట్లాడుతూ.. ఘటనపై సమాచారం రాగానే అన్ని ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దించాం. బాధితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా విచారిస్తున్నాం. అలాగే, బాధితుల పెద్ద అల్లుడు ఢిల్లీలో ఉంటారని, కుటుం బంలో కొన్ని గొడవలు ఉన్నట్లు తెలిసిందన్నారు. దాంతో కుటుంబ వివాదాల కోణం లోనూ, అలాగే వృత్తిపరమైన దొంగల పనా అనే అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తు న్నాం. ఎంత సొత్తు పోయిందనే దానిపై స్పష్టత కోసం పూర్తి వివరాలు సేకరిస్తున్నామని.. త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

# పొగాకు రైతులను పట్టించుకోని బాబు

.. మొదటిపేజీ తరువాయి

ధరలను ఆర్బీకేల్లో బోర్డులపై ప్రదర్శించాం. ధరలు కనీస స్థాయి కంటే తగ్గిన వెంటనే ఆర్బీకే వ్యవసాయ సహాయకుడు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసే వ్యవస్థను తీసుకొచ్చాం. గత ఏడాది ప్రకాశం జిల్లాలో పొగాకు రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నాను. ఈసారి గోపాలపురం లేదా జంగారెడ్డిగూడెంలో రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి కష్టాలు తెలుసుకుంటాను. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమాన్ని అక్కడి నుంచే ప్రారంభిస్తాను. ఈ పర్యటన తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకపోతే కొద్దిరోజుల వ్యవధిలో కందుకూరులో మరో పర్యటన నిర్వహిస్తాను. పొగాకు రైతుల సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం స్పందించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాను. ఏ జిల్లాలో, ఏ పంట రైతులు ఇబ్బందులు పడుతున్నా వైఎస్సార్‌సీపీ వారికి అండగా నిలుస్తుందని అన్నారు.

# సిసిఐ పునరుద్ధరణపై మీ వైఖరేంటి?

.. మొదటిపేజీ తరువాయి

గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధి లోపం వల్లే జాప్యం జరిగిందని.. సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇటీవలే సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీసీఐ సాధన సమితి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు / ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసిందని తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశాం. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు



అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ప్లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు.

# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

.. మొదటిపేజీ తరువాయి

తప్పుకోవాల్సిందే అని తేల్చి చెప్పారు. గత పదేళ్లల్లో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీయే పాలనలో ధ్వంసమైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య భారంగా మారిందని చెప్పారు. కోచింగ్‌పై నీట్ అభ్యర్థుల వార్షిక ఖర్చు రూ.1.32 లక్షల కోట్లని అన్నారు. ఇది విద్యారంగం వార్షిక బ్జడెట్ రూ.1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు. సంపన్నుల కోసమే ఉద్దేశించిన ఈ వ్యవస్థలో పేదలకు స్థానం లేదని అన్నారు. సోమవారం నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది. కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీ ఛార్జ్ చేయించింది. మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది. విద్యపై రూ.1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది. కానీ, గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు. ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా అని రాహుల్ విమర్శించారు. దేశ యువతకు ఉద్యోగాలు లేవు. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నాశనం చేస్తోంది. మన దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బ్యాంకులను



బడా వ్యాపారులు లూటీ చేస్తున్నారు. ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు పోతున్నాయి. కేంద్రం విధానాల వల్ల పేదలు, విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులంటే మనకు శత్రువులు కాదు. ఈ దేశ భవిష్యత్తు అన్న విషయం కేంద్రం గుర్తుంచుకోవాలని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని యువత డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరుకుంటోంది. ఆందోళన చేస్తోన్న యువతపై దాడి చేసిన వారికి శిక్ష పడాలని కోరుతోంది. ఇక, ఈ వైఫల్యాలకు గానూ ప్రధాని క్షమాపణలు చెప్పాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల డిమాండ్లకు మేం పూర్తి మద్దతు ప్రకటించామని రాహుల్ వెల్లడించారు. విద్యార్థుల ఆందోళనను మేం రాజకీయాలకు వాడుకోవట్లేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత. దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు కేంద్రం అవకాశం ఇవ్వట్లేదు. అందుకే విద్యార్థులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చాం. నిరసనల్లో నా పట్ల జరిగిన దానికి బాధపడటం లేదు. విద్యార్థులకు జరుగుతోన్న నష్టం విషయంలోనే బాధగా ఉంది. పరీక్షల విధానంలో మార్పు రావాలి. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తినేందుకైనా నేను సిద్ధం అని తెలిపారు.

# రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవు

.. మొదటిపేజీ తరువాయి

వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. రాష్ట్రంలో 'పవర్ కట్' అనేదే లేదని, వర్షాలు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు, లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దీనిని ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని స్పష్టం చేశారు. 'ప్రజా బాట', 'పొలం బాట' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అభినందించారు. గతంలో ఎక్కువ వడ్డీలతో తెచ్చిన పాత రుణాలను 'రీస్ట్రక్చ్రరింగ్' చేయడం ద్వారా సంస్థల రుణభారం తగ్గించి, డిస్కంలను దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 అంబ్యులెన్స్ సేవలు తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర్1912 కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి, ఆటోమేటిక్‌గా క్షణాల్లో సమాచారాన్ని అంబ్యులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని.. మెసేజ్ ఆధారంగా అంబ్యులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు. విద్యుత్ వ్యవస్థకు మూలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ... విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందించినట్లు పేర్కొన్నారు. మరోవైపు 'గృహజ్యోతి' పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ డిస్కం కంపెనీలకు చెల్లిస్తోందని తెలిపారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే రూ. 14,000 కోట్ల సబ్సిడీ నిధులను కూడా ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని వెల్లడించారు.

# చలో సంసద్‌పై పోలీసుల లాఠిన్యం

.. మొదటిపేజీ తరువాయి



సమయాన్ని వృథా చేసుకోవద్దని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా.. 'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ పిటిషన్ అత్యవసర విచారణకు దిల్లీ హైకోర్టు కూడా నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోకి తమను లాగొద్దని వ్యాఖ్యానించింది. దాంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని పిటిషనర్ కోరారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంటు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకునిబాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. పలుచోట్ల రాళ్లు రువ్వడం, ఘర్షణ పడటం, తోపులాటలతో పోలీసులు, ఆందోళనకారులు గాయపడ్డారు. చాలామంది రక్తమోడుతున్న వీడియోలు వైరలయ్యాయి. వీటిని చూపుతూ విచారణ కోరారు. అయితే సుప్రీం ప్రధాన న్యాయమూర్తి వాటిని తిరస్కరించారు. అత్యవసరంగా చర్చించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

# కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు

.. మొదటిపేజీ తరువాయి

ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులను అక్కడే అడ్డుకున్నారు. అలాగే లోక్‌భవన్ వైపు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఖైరతాబాద్ సర్కిల్ వద్ద నిలువరించారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కర్రలతో దాడులు జరిగాయని, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసు వాహనాలపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ముందస్తు చర్యల్లో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. తొలుత కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# మూడోరోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం

.. మొదటిపేజీ తరువాయి

చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా విపక్షాలు సీజేపీపై లాఠీచార్జ్ అంశాన్ని చర్చించాలని పట్టుపట్టాయి. కానీ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ వ్యతిరేకించారు. గందరగోళ నేపథ్యంలో సభను 12 వరకు వాయిదావేశారు. మరో వైపు విపక్ష ఎంపీలు ఇవాళ నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. నీట్ పేపర్ లీకేజీలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా నల్ల దుస్తులు ధరించినట్లు కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా ఆరోపించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి

.. మొదటిపేజీ తరువాయి

అంటూ ప్రధాని మోదీకి ఆత్మీయంగా పరిచయం చేశారు. అప్పలనాయుడు నాకు తెలుసు... ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు' అంటూ ఎంపీని ప్రధాని అభినందించారు. చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహించారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర మంత్రి పీయుష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాలు పాటు జరిగిన సమావేశంలో ఏపీకి కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఇందులో భాగంగా కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. గోదావరి - కావేరీ నదుల అనుసంధానంపై కీలక చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. గోదావరి - కావేరీ అనుసంధానంపై భాగస్వామ్య రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నుంచి కావేరీ అనుసంధానం కన్నా బనకచర్ల నుంచి కావేరీ అనుసంధానం మంచిదని కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించినట్లు తెలుస్తోంది.

## తొలి ఏకాదశి పురస్కరించుకొని ఖిల్లా ప్రాంతం ముందస్తు పరిశుభ్రత

చెట్లు చెత్తను తొలగించిన మున్సిపల్ అధికారులు పర్యవేక్షించిన చైర్ పర్సన్

భక్తులకు సౌకర్యాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ. పట్టణంలోని ఖిల్లా దుర్గం లో తొలి ఏకాదశి సందర్భంగా మున్సిపల్ అధికారులు ఖిల్లా ఆవరణలో కంపచెట్లను,పిచ్చిమొక్కలను మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు బుధవారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. ఈ సందర్భంగా చైర్మన్ పున్న శైలజవెంకటేష్ మాట్లాడుతూ ఖిల్లాలో సందర్శనకు వచ్చే భక్తులకు వాహనాల పార్కింగ్, అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ పొన్నెబోయిన సైదులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడారు . ఈ సందర్భంగా మూకురోజు రాజు మాట్లాడుతూప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పేర్కొన్నారు .రాహుల్ అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య బద్ధంగా విద్యార్థులకు సంఘీభావంగా నీట్ పేపర్ లీకేజ్ కి వ్యతిరేకంగా పార్లమెంట్ లో తన గలాన్ని వినిపించడంతోపాటు బయట విద్యార్థుల పక్షాన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ విద్యార్థులకు జవాబుదారిగా ఉండాలని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేసినటువంటి రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం దీనిని విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి విద్యార్థులకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం అరెస్టులకు తిరగేసిందని మోదీ మొండి వైఖరిని నిరసిస్తూ దేవరకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముకురోజు రాజు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టులు ఖండించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు , నేనావత్ మోతిలాల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుబ్బాచరణ్, పులిజాల వెంకటయ్య, నందోజు అంజి,తదితరులు పాల్గొన్నారు




## రెండో వార్డ్ లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

వేగవంతంగా రోడ్డు పనులు చేపడతాం

మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని రెండవ వార్డ్ లో రోడ్డు పనులకు బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని రోడ్లు పూర్తి చేయడంతో పాటు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గతంలోనే పట్టణంలోని ప్రధాన రహదారులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. పాత పోలీస్ స్టేషన్ నుండి ఫారెస్ట్ ఆఫీస్ వరకు పనులు వేగవంతంగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొన్నెబోయిన సైదులు, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా మద్దిరాలలో ధర్నా

-శాంతియుతంగా ధర్నా చేస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం హేయమైన చర్య.

-విద్యార్థులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

-లాటి ఛార్జ్ కి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.

**మద్దిరాల నీలగిరి వార్త జూలై 23**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా ధర్నా నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మద్దిరాల చౌరస్తాలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మద్దతుగా నిలిచి శాంతియుతంగా ధర్నా చేస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై దాడి చేయడం హేయమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు లాటి ఛార్జ్ కి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చామకూరి శ్రీనివాస్ మావిళ్ళ మడవ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి మండల యూత్ నాయకులు దండెంపల్లి ఉమేష్ పాక సోమలింగం బత్తుల ఏసోబు రాంపాక రామలింగం బొందే కోల సత్తయ్య రాంపాక రాజీవ్ గాంధీ గజ్జి యాకయ్య మేడిదల అనిల్ వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియపై దేవరకొండ పట్టణంలో బీఎల్ఏలకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అవగాహన కార్యక్రమం

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రతి అర్హుడైన పేద ఓటరికి ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూడాలి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం గ్రామ కార్యాలయంలో బిఎల్ఎ లు పార్టీ పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం దేవరకొండ పట్టణంలో పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్‌ల వారీగా పురోగతిని తెలుసుకుని బీఎల్ఏలకు, పార్టీ నాయకులకు అవసరమైన సూచనలు చేశారు. పట్టణంలోని ప్రతి బూతులో 100 శాతం సర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఆయుధం అని అన్నారు. అర్హుడైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, గిరిజనులు, మహిళలు, యువత వృద్ధులు వంటి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలంటే ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కావడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అందుకే ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్ విధివిధానాలపై కార్యకర్తలకు ఎమ్మెల్యే అవగాహన కల్పిస్తూ, దరఖాస్తుల పరిశీలన, అవసరమైన పత్రాల సమర్పణ, ఇంటింటి ధృవీకరణ వంటి అంశాలను జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూతులో 100 శాతం సర్ ప్రక్రియ పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ-వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## రీ-సర్వేతో భూ వివాదాలకు పరిష్కారం: తహసీల్దార్ కె. రాములు

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, జూలై 22:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి రీ-సర్వే కార్యక్రమంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు, రికార్డుల్లోని లోపాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గట్టుప్పల్ తహసీల్దార్ కె. రాములు తెలిపారు. మండలంలోని అంతంపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన భూభారతి రీ-సర్వే గ్రామసభలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు.రీ-సర్వే ద్వారా భూముల యాజమాన్య హక్కులు స్పష్టతకు వస్తాయని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా కొలిచి ఖచ్చితమైన సరిహద్దులు నిర్ధారిస్తామని చెప్పారు. దీంతో భూ రికార్డులు పారదర్శకంగా మారడంతో పాటు కోర్టులు, రెవెన్యూ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న అనేక భూ వివాదాలకు పరిష్కారం లభించే అవకాశముందని పేర్కొన్నారు.రీ-సర్వే సందర్భంగా రైతులు పట్టాదారు పాస్‌బుక్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలతో హాజరై అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజల సహకారంతో రీ-సర్వేను విజయవంతం చేసి భూ యజమానికి స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమాకాంత్ రెడ్డి, సర్పంచ్ చందా శ్రీలత వెంకటేశ్, ఆర్ఐలు చిరంజీవి, శ్రీజన్, సర్వేయర్ జైహింద్, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అగ్ర నేతలను అరెస్ట్ చేయడం..... అప్రజాస్వామ్యకం.....

కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాలేంక వినోద్ కుమార్

**నీలగిరి వార్త/ జూలై 22/ నల్గొండ జిల్లా ప్రతినిధి:**

శంకర్ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహిస్తున్న యు జి సి నీట్ జేఈఈ ప్రవేశ పరీక్షల పత్రాలను లీక్ చేయడం పై నిరసిస్తూ ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలైన పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు ఎంపీ మల్లికార్జున కరిగే పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ లను విద్యార్థులను అరెస్టు చేయడశీ అప్రజా స్వామ్యకమని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గాలెశీక వినోద్ కుమార్ ఖండించారు బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన నాంపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజినామా, చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పరీక్ష వ్యవస్థపై ప్రజలకు విద్యార్థులకు యువకులకు విశ్వాసం లేకుండా పోయిందన్నారు.అన్నారు యు జి సి నీట్ జేఈఈ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు లీక్ చేయడం విద్యార్థుల భవిష్యత్తును బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని ఎన్నో సంవత్సరం నుండి కష్టపడి చదివిన విద్యార్థుల శ్రమను బిజెపి కొందరు మాఫియాలు డబ్బు కోసం పేపర్ లీక్ చేయడం పిల్లల భవిష్యత్తును నాశనం చేయడం ,సిగ్గుచేటు అని అన్నారు, విద్యార్థులపై లాటి చార్జి చేస్తూ ఫైరింగ్ చేస్తూ విద్యార్థుల జీవితాల్లో ఆడుకుంటున్న బిజెపి ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి అని వినోద్ కుమార్ కోరారు.

## పేకాట రాయుల అరెస్ట్

**నీలగిరి వార్త/ జూలై 22/ నల్గొండ జిల్లా ప్రతినిధి:**

బంధనకంటి శంకర్ మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా గ్రామ సమీపంలో ముగ్గురు వ్యక్తులు బుధవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మామిడి చెట్టు కింద పేకాట ఆడుతుండగా అట్టి వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 1500 రూపాయలు నగదు, మూడు సెల్ ఫోన్లు, మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్సై మల్లికంటి లక్ష్మయ్య తెలిపారు, పేకాట ఆడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు



# ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్సీ ఎమ్మెల్యే





**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త జూలై 22**

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మరో చారిత్రాత్మక ఘట్టం ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి మరో మైలురాయిగా, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నూతన అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ (రూ)ను గౌరవ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గౌరవ ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన, పారదర్శక వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంచేలా ఆధునిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ణవీనూ ఉషా రాణి ,=మీా ణతీ రోహిత్ ,మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాండూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ ఎగ్గడి భాస్కర్







**ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలి..**

**సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలి -- పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం**

**తాండూర్ ;నీలగిరి వార్త**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న తాండూర్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్‌లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించా రు.తదనంతరం పోలీస్ స్టేషన్ పరిసరా లు, రిసెప్షన్ సెంటర్, రికార్డులు, సీసీటీఎన్ఎస్ నమోదు ప్రక్రియ, పెండిం గ్ కేసుల ఫైళ్లు, క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ వ్యవహారాలపై సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి సీసీ కెమెరాల ఫుటేజీని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందిం చుకోవాలని, సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశిం చారు. ప్రజల్లో చట్టాలపై అవగాహనతో పాటు సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, మత్తు పదార్థాల నిర్మూలన పై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే హెల్మెట్, సీటు బెల్టు వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపుపై ప్రజలకు అవగాహన కల్పిం చాలని పేర్కొన్నారు.గ్రామాల్లో సీసీ కెమె రాల ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే అథారిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం కొనసాగుతోందని తెలిపా రు. అసాం ఘిక కార్యకలాపాల నియంత్ర ణకు రాత్రి పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాద పూర్వ కంగా వ్యవహరించాలని అధికారు లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ లో మాంగళ్య షాపింగ్ మాల్ 33వ శాఖ గొప్ప ప్రారంభం



**నీలగిరి వార్త : సూర్యాపేట జిల్లా...**

2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్ లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రా ల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో కోదాడ లో 33 శాఖను గొప్ప గా ప్రారంభిం చిం ఓది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి ఆషికా రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాల ను సందర్శిం చి, అభిమా నులతో సంతోషంగా మమేకమ య్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్య లో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభ రిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి ఆషికా రంగనాథ్ మాట్లాడుతూ,కోదాడ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు .కార్యక్రమంలో శాసన సభ్యురాలు నాలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకట రత్నం బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నరు మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ: "ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు."మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో కోదాడ ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు. రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజ ఓయవ ఓంతంగా కొనసాగుతున్న మాంగ ఓళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగ దారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది.కోదాడ ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు

# వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం.

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూలై 22.**

ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవానికి మొక్కలు సిద్ధమయ్యాయి. సబితం/పేరా పల్లి గ్రామాల మధ్యన గల అటవీశాఖ నర్సరీలో వేలాది సంఖ్యలో వివిధ రకాల వేసవిలో విత్తనాలు నాటి మొక్కలను ప్రభుత్వం పెంచింది. దీనిలో భాగంగా ఆయా మొక్కలను పెద్దపెల్లి జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీలకు మరియు సింగరేణి సంస్థకు పంపించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తుండడంతో మొక్కలను తీసుకెళ్లేందుకు ఆయా గ్రామపంచాయతీల సర్పంచులు సిద్ధంగా ఉన్నారు. ఈ నర్సరీలోఉసిరి 3280, మహా గని 500, పొగడ 500, అల్లనేరేడు 11000, వేప 2500, సరుగుడు 2400, జమ్మి 2000, పులిచింత 500, సింధు గ 2500, కంక 4200, గుల్ మోర్ 1200, ఫెల్టో ఫామ్ 2800, ఇరీకి 750, మర్రి 4500, రావి 5260, నా రేపా 1800, మొక్కలను పెంచారు.ఆయా మొక్కలను ఎం నరసయ్య సెక్షన్ ఆఫీసర్. రంజిత బీట్ ఆఫీసర్, అటవీ శాఖ పై అధికారుల సూచన మేరకు వీరు పంపిణీ చేయనున్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామపంచాయతీలకు సింగరేణికి పంపనున్నట్లు వారు తెలిపారు. అలాగే వ్యక్తిగతంగా ఎవరైనా అవసరం పడితే మొక్కలను తీసుకుని వారు తెలిపారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమస్యలు పరిష్కరించాలి.

**కమాన్ పూర్, నీలగిరి వార్త జులై 22:**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమస్యలను వెంటనే పరిష్కరించాలని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఆరోగ్య కేంద్రం ముందు ప్రధాన రహదారి పై ధర్నా – రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపులా వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా – రాస్తారోకో చేస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బీఆర్ఎస్ నాయకులను ధర్నా – రాస్తారోకో కార్యక్రమాన్ని విరామింపజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. కమాన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్టాఫ్ నర్సులు లేరని, అన్ని రకాల మందులు సరిపడా లేవని, ఆసుపత్రి ఆవరణలోని క్వార్టర్లు శితిలావస్థలో ఉన్నాయని ఆరోపించారు. అలాగే కమాన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఆఫగ్రేడ్ చేయాలని, ఆసుపత్రి ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల మాజీ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్,మాజీ జడ్పిటీసీ మేకల సంపత్ యాదవ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు గాదె సదయ్య,రాచకొండ రవి, దండే కిషన్, బోయిని బాలకృష్ణ, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజు కుమార్, పెండ్లి నారాయణ, పంతకానీ రవి, భూపెల్లి మల్లేష్, కొయ్యడ రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కొడిమ్యాలలో ఘనంగా బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు..

**కొడిమ్యాల, నీలగిరి వార్త జులై 23**

కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం రోజున కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ గారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి లాంగ్ లివ్ వినోద్ అన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రధాత, కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి వారి సేవలు చేసే విధంగా ఆ భగవంతుడు ఆశీర్వదించాలన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, రైతుబంధు మాజీ అధ్యక్షులు, ఐక్య సంఘం అధ్యక్షులు అంకం రాజేశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బైరి వెంకటి, నాయకులు దోమకొండ నరసయ్య, నేరెళ్ల రాజయ్య, మొగిలిపాలెం శ్రీనివాస్,చెల్లా లక్ష్మణ్, సుంకే నరేష్, మోహన్, ఇంతియాజ్, ఈసంపల్లి రమేష్, మార్గం వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు..



# ప్రజల ఎదురుచూపులకు తెర

తాండూర్‌లోకి అడుగుపెట్టనున్న పైలట్ రోహిత్ రెడ్డి

ట్రయల్ కోర్టు పరిధి వీడరాదన్న షరతుకు హైకోర్టు సడలింపు

దర్యాప్తు కీలక దశ పూర్తయిందని పిటిషనర్ తరఫు వాదనకు ప్రాధాన్యం

మిగతా అన్ని షరతులు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టీకరణ

ప్రజల్లోకి రానున్న పైలట్.. తాండూర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్

**తాండూర్, జూలై 22:**



తాండూర్ నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న క్షణం ఎట్టకేలకు ఆసన్నమైంది. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు కీలక ఊరట కల్పించింది. ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా కోర్టు పరిధిని వీడరాదన్న షరతును సడలిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో తాండూర్ ప్రజల ఎదురుచూపులకు తెరపడగా, త్వరలోనే పైలట్ రోహిత్ రెడ్డి ప్రజల మధ్యకు రానుండటంతో నియోజకవర్గంలో రాజకీయ సందడి నెలకొంది. తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు, గతంలో విధించిన బెయిల్ షరతుల్లో ఒకటైన "ట్రయల్ కోర్టు ముందస్తు అనుమతి లేకుండా కోర్టు పరిధిని వీడరాదు" అనే నిబంధనను సడలించింది. దర్యాప్తులో కీలక భాగం ఇప్పటికే పూర్తయిందని, తాను తన నియోజకవర్గంలోనే నివసిస్తున్నానని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆ షరతును సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే మిగిలిన అన్ని బెయిల్ షరతులు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేసింది.ఈ పరిణామంతో తాండూర్ నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గత కొంతకాలంగా తమ నాయకుడు ప్రజల్లోకి రావాలని, నియోజకవర్గ పర్యటనలు చేపట్టాలని ఎదురుచూస్తున్న కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశలు ఫలించాయని పేర్కొంటున్నారు. త్వరలోనే పైలట్ రోహిత్ రెడ్డి ప్రజల మధ్యకు రానుండటంతో తాండూర్ రాజకీయాల్లో మరోసారి కొత్త ఉత్సాహం నెలకొంది.

# రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం

కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వెంటనే మార్చాలని నవాబ్ పేట్ మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీని ఖండిస్తూ, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తీవ్రంగా మండిపడ్డారు.నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమైందని,దానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షం ఎప్పుడు కూడా ప్రశ్నించే గొంతులా ఉంటుందనిఅన్నారు.ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు.ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తేల్చి చెప్పారు.

# స్మశానవాటికకి స్థలం కేటాయించాలి

బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



స్మశానవాటికగా కొనసాగుతున్న స్థలాన్ని దానికే కేటాయించాలని, మియపూర్ మక్త మహబూబ్ పెట్ బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్ అన్నారు. బుధవారం స్థానిక మక్త ప్రాంతానికి చెందిన మహిళ చనిపోగా, స్మశానవాటికలో ఖననం చేయడానికి వెళ్లిన వారిని అక్కడి వారు అడ్డుకున్నారని తెలుసుకున్న స్థానిక నాయకుడు కొంచె శివరాజ్ ఘటనాస్థలికి చేరుకొని, శేరిలింగంపల్లి తహశీల్దార్ తో మాట్లాడి, సామరస్యంగా మృతురాలి ఖననం చేపించి తాత్కాలిక సమస్యని పరిష్కరించచారు. స్థానిక సమస్యలపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారని, సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కొంచె శివరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ మహిళా నాయకులు రోజా, కిరణ్, కాసాని శ్రీధర్ కొంచ ప్రభాకర్ గోపరాజు శ్రీనివాస్ ఫారనంది నర్సింగరావు గుండె రాజు సుధాకర్ రాజు మల్లన్న చిన్న పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ కీ నిరసన కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



నీట్ పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక నివాసం సమీపంలో నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను విడుదల చేశారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసనలు చేపట్టింది.నీట్ పేపర్ లీక్ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ పాల్గొనడం జరిగింది.

# ఓటు హక్కు లేకపోతే చనిపోయిన వారితో సమానం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిధి**

బుధవారం ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కొడంగల్ నియోజకవర్గ బూతు స్థాయి ఏజెంట్లతో పరిగి తాండూర్ శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఓటు హక్కు కోల్పోకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత బూతు స్థాయి ఏజెంట్ల దేనన్నారు. ఎస్సార్ ప్రక్రియను చేపట్టేందుకు ఆగస్టు 3వ తేదీ వరకు భారత ఎన్నికల సంఘం గడువును పొడిగించడం జరిగిందని, కొడంగల్ నియోజకవర్గంలో 78 శాతం ఎస్ఐఆర్ ప్రక్షాళన చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. నియోజకవర్గంలో



2,51,255 ఓటర్లకు గాను 1,96,620 ఓటర్ల నమోదు గావించడం జరిగిందని మిగతా 54,635 వేల ఓట్ల నమోదును చేయవలసి ఉందని దీనికి బిఎల్ఏ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంకా నమోదు చేసుకొని, వలస వెళ్లిన కుటుంబాలను గుర్తించి ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. ఓటరు జాబితా పేరు లేనట్లయితే సంక్షేమ ఫలాలు కోల్పోతారు అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళల ఓట్లు తప్పిపోకుండా చూడాలని ఆయన అన్నారు. పేదలకు అండగా నిలబడి







అందరూ ఓటు హక్కు నమోదు అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. సర్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొడంగల్, నారాయణపేట్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజేష్ రెడ్డి, విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్లు నందారం ప్రశాంత్, నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

ఆర్కతల గ్రామ మాజీ సర్పంచ్ వడ్డే రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ మాజీ సర్పంచ్ వడ్డె రాములు సూచించారు అవసరం లేకుండా ఇండ్ల నుంచి బయటకు వెళ్లకూడదని వాగులో వంకలు చెరువులు సమీపానికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆర్కతల మాజీ ఎంపీటీసీ తలారి యాదయ్య మాట్లాడుతూ గ్రామంలో ఇనుప విద్యుత్ స్తంభాలు తెగిపోయిన విద్యుత్ తీగల దగ్గరకు వెళ్లకుండా ఉండాలని పిల్లలను వరద నీటి వద్ద ఆడనివ్వకూడదని సూచించారు వర్షాల కారణంగా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు త్రాగునీటిని మరిగించి తాగడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అవసరమని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే గ్రామపంచాయతీ అధికారులు లేదా సంబంధిత అత్యవసర సేవలకు సమాచారం అందించాలని మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటించి సురక్షితంగా ఉండాలని కోరారు.





# ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పి.జె.ఆర్. స్టేడియంలో ఘనంగా "ఛాత్రో కి గూంజ్" కార్యక్రమం

**చందానగర్ నీలగిరి వార్త**

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కల్పన, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం, యువత సాధికారత లక్ష్యంగా ఎన్ఎస్‌యూఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆధ్వర్యంలో చందా నగర్‌లోని పి.జె.ఆర్. స్టేడియంలో "ఛాత్రో కి గూంజ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామోహన్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాదవల్లి వెంకటస్వామి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎం. రఘునందన్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేశ్ నాయక్,యలమంచి ఉదయకిరణ్ మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి రావడం, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి యువత ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కట్ల శేఖర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శ్రీహరి, రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ చైర్మెన్ ఆయాజ్ అహ్మద్ ఖాన్, మాజీ శేరిలింగంపల్లి లింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌందరరాజన్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేంద్ర ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర



ఓబీసీ కో-ఆర్డినేటర్ హరికిషన్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ శేరిలింగంపల్లి నాయకుడు దాసరి మౌళి మాట్లాడుతూ, "ఛాత్రో కి గూంజ్" కార్యక్రమం విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని, విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎన్ఎస్‌యూఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.చివరగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, నాయకులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏబిఎన్ పిఆర్ఆర్ కళాశాల విద్యార్థులు 'టాటా ఎలక్ట్రానిక్స్' క్యాంపస్ సెలెక్షన్స్‌లో 40 మందికి ఉద్యోగాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలోని స్థానిక ఏబిఎన్ పిఆర్ఆర్ సైన్స్ కళాశాలలో 2026 డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం ప్రముఖ బహుళజాతి సంస్థ 'టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెంగళూరు)' ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ ప్రాంగణ ఎంపికలు బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామ్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రాంగణ ఎంపికల కార్యక్రమానికి కళాశాల నుండి మొత్తం 53 మంది హాజరయ్యారు. వీరిలో 40 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌కు సంస్థ ప్రతినిధిగా విచ్చేసిన హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్ శ్రీ బి. గోవిందన్ విద్యార్థులకు వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించి, కంపెనీ నియమ నిబంధనలు మరియు విధి విధానాలను వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ తరఫున ఉచిత వసతి సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

క్యాంపస్ సెలెక్షన్స్ అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామ్మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ యల్లాప్రగడ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. సూరిబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఇటువంటి అద్భుతమైన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ








సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన 40 మంది విద్యార్థులను కళాశాల యాజమాన్యం, పిజి డైరెక్టర్ డాక్టర్ చలపతి రావు, అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి. సతీష్ కుమార్, ఎం.వి.వి.ఎస్.ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఆర్కతల గ్రామంలో రోడ్లపై మురుగునీరు పాడుతున్న పట్టించుకోని నాయకులు

వెంటనే సమస్యను పరిష్కరించాలని తెలిపిన కాలాన్ని వాసులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

మండల కేంద్రంలోని ఆర్కతల గ్రామంలో రోడ్డుపై ఎన్ని రోజులుగా మురుగునీరు పారుతూ గుంతలలో నిలువ ఉండడంతో దోమలతో ఈగలతో చాలా ఇబ్బందికరంగా ఉందని రోడ్డు పక్కన ఉన్న ప్రజలు తెలిపారు గత రెండు రోజుల్లో కురుస్తున్న వర్షాలకు రోడ్డుపైననే మురుగునీడితోపాటు వర్షపు నీరు రావడంతో ఇంటిలోకి వెళ్లే వారికి వాహనాలపై వెళ్లే వారికి చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఈ సమస్యపై గ్రామ సర్పంచి వెంటనే స్పందించి సమస్యను తీర్చే విధంగా కృషి చేయాలని తెలిపారు ఎన్ని రోజులుగా ఉన్న ఇబ్బందిని వెంటనే పూర్తిచేస్తే బాగుంటుందని అన్నారు రోడ్డుపై నీరు ఉండడంతో చిన్నపిల్లలకు వృద్ధులకు త్వరగా ఆరోగ్య సమస్యలు వస్తాయని దీని దృష్టిలో ఉంచుకొని వెంటనే సమస్యను పరిశీలించే విధంగా కృషి చేయాలని తెలిపారు.





# రాహుల్ గాంధీ పై జరిగిన హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డి

నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అధ్యక్షలు కొండలు యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై జరిగిన హేయమైన చర్యను నవాపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా రాజకీయ నాయకులపై వ్యక్తిగత దాడులు అవమానకర వాక్యాలు లేదా అనుచిత చర్యలు చేయించడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సామా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల సమస్యను పార్లమెంట్లో ప్రజల మధ్య నిరంతరం ప్రస్తవిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తున్న రాహుల్ గాంధీ పై ఇలాంటి చర్యలు జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు రాజకీయాల్లో విభేదాలు అయినప్పటికీ వ్యక్తిగత స్థాయిలో అవమానించే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు రాజకీయ ప్రత్యార్థులపై విమర్శలు విధానాల పరంగా ఉండాలని వ్యక్తిగత దూషణాలు బెదిరింపులు లేదా ఏమైనా ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్ధించలేమని సామా వెంకటరెడ్డి స్పష్టం చేశారు దేశంలో ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ స్ఫూర్తి బావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధి పై ఉందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మండల అధ్యక్షుడు ఆదేశాల మేరకు మండలంలోని 32 గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఎల్ఏలు ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేసి గ్రామంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండే విధంగా పనిచేయాలని తెలిపారు వచ్చే నెల ఆగస్ట్ 3వ తారీఖు వరకు పూర్తిచేసి అప్పచెప్పాలని తెలిపారు నవాబుపేట్ మండలం సర్పంచుల అధ్యక్షులు. ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అధ్యక్షుడు కొండల్ యాదవ్ తెలిపారు ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరుద్ధం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య పద్ధతులను విశ్వసిస్తారని దేశ ఐక్యత సామాజిక సామరస్యం రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ కట్టుబడి పని చేస్తుందని సర్పంచుల అధ్యక్షులు కొండలు యాదవ్ తెలిపారు ప్రజలు కూడా శాంతి సామరస్య వాతావరణాన్ని కాపాడాలని రాజకీయ విభేదాలను హింస లేదా దేశపూరిత చర్యలకు దారి తీయకుండా ప్రజాస్వామ్య మార్గంలోని వ్యక్తపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు చివరగా రాహుల్ గాంధీ పై జరిగిన ఈ హేయమైన చర్యను నవపేట్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున మరోసారి తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా వ్యవహరించాలని





నవపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. సామా వెంకట్ రెడ్డి. నవాబ్పేట్ మండల సర్పంచుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండల్ యాదవ్.

# షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణకు గ్రీన్ సిగ్నల్

సోమవారం నుంచి పనుల ప్రారంభం -- ప్రజల సహకారంతో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యం

షాపులు, గృహ యజమానులు సహకరించాలని ఆర్డీవో సరిత విజ్ఞప్తి

మధ్యవర్తులకు చోటు లేదు.. జాప్యం లేకుండా పనులు పూర్తి చేస్తాం

అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల అభిప్రాయాలతో ముందుకు ప్రభుత్వం

"విగ్రహాలకు పూర్తి గౌరవం.. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల

**షాద్‌నగర్, జూలై 22 (లినీలగిరి వార్త ప్రతినిధి ):**

షాద్‌నగర్ పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రధాన చౌరస్తా విస్తరణ పనులకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ట్రాఫిక్ రద్దీ, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో సోమవారం నుంచి చౌరస్తా విస్తరణ పనులను ప్రారంభించనున్నట్లు షాద్‌నగర్ ఆర్డీవో ఎన్.ఆర్. సరిత ప్రకటించారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కుల సంఘాలు, జర్నలిస్టులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో చౌరస్తా విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు, అమలు విధానం, ప్రజల సహకారం, ట్రాఫిక్ నియంత్రణ, భవిష్యత్ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఆర్డీవో సరిత మాట్లాడుతూ షాద్‌నగర్ చౌరస్తా ప్రస్తుతం పట్టణానికి ప్రధాన ట్రాఫిక్ కేంద్రంగా మారిందని, రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతుండటంతో ప్రమాదాల సంఖ్య కూడా అధికమవుతోందన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె మృతి చెందిన విషాద ఘటన అందరినీ కలచివేసిందని గుర్తుచేస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చౌరస్తా విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు.ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆమె, రోడ్డు విస్తరణలో భాగంగా షాపులు, భవనాల యజమానులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి మధ్యవర్తిత్వం, సిఫార్సులు, ఒత్తిళ్లకు అవకాశం ఉండదని, పూర్తిగా పారదర్శకంగా పనులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ప్రధాన చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల అంశం కూడా చర్చకు వచ్చింది. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ విగ్రహాలను తాత్కాలికంగా గౌరవప్రదంగా మరోచోటికి తరలించి, రహదారి విస్తరణ అనంతరం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తగిన ప్రదేశంలో తిరిగి ఏర్పాటు చేస్తామని ఆర్డీవో తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ పట్ల తనకు అపార గౌరవం ఉందని, ఆయన రాజ్యాంగం, రిజర్వేషన్ వ్యవస్థ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. చౌరస్తాను సుమారు 100 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేసి, నాలుగు వైపులా వాహనాల రాకపోకలకు అనుకూలంగా



తీర్చిదిద్దాలని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు. ఆక్రమణల తొలగింపు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ విశాల దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ మాట్లాడుతూ చౌరస్తా విస్తరణకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, పనులు పూర్తయ్యాక అంబేద్కర్ విగ్రహాన్ని సెంట్రల్ చౌరస్తాలోనే పునఃప్రతిష్ఠించాలని కోరారు. సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిగి రహదారి విస్తరణకు ఇప్పటికే రూ.5.70 కోట్ల నిధులు మంజూరైన నేపథ్యంలో ఆక్రమణలు తొలగించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. రహదారి విస్తరణలో భవన యజమానులకు నష్టం జరిగితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. చౌరస్తా విస్తరణ ఉద్యమకారుడు ఆర్ఎన్ రాము మాట్లాడుతూ ...ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం సంతోషకరమని, పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.

ముఖ్యంగా, ఈ సమావేశం ద్వారా షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించడం, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించడం పట్టణ అభివృద్ధిలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ప్రజల సహకారంతో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ జిటి శ్రీనివాస్, ఒగ్గు కిషోర్, నక్కల వెంకటేష్ గౌడ్, కార్మిక సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్, ప్రభుత్వ పలు శాఖల అధికారులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి

**నవాబుపేట్ మండలం నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ఆగస్టు మూడవ తేదీ లోపు సంబంధిత వివరాలను అందించే పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి సూచించారు మండలంలోని పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ నిర్ణీత గడువులోపు ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జామ జయయ్య. ముబారక్పూర్ గ్రామ కార్యదర్శి వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు




# వగరూరు గ్రామంలో హాకరుణ శాకాహార ర్యాలీ నిర్వహించిన పిరమిడ్ మాస్టర్స్

**మంత్రాలయం జూలై 22 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం వగరూరు గ్రామంలో మహాకరుణ శాకాహార ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కీ.శే. వీరారెడ్డి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ పెద్దలసహకారంతో, నీలకంఠ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.ధ్యానం చేయడం,శాకాహారం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.జీవ కారుణ్యం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై సందేశాలు అందించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది.ర్యాలీలో యువత, మహిళలు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శాకాహారాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు పిరమిడ్ సీనియర్ మాస్టర్స్ వీరన్న శెట్టి, కె రాఘవ రెడ్డి, కంపాడు రామకృష్ణ, ఈరన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సినియర్ పిరమిడ్ మాస్టర్స్, అనేక మంది ధ్యానములు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# ఆంధ్రా షుగర్స్ సల్ఫర్ రవాణా పరిశీలన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. ఆనంద్ రావు బుధవారం కొవ్వూరులో ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ పరిశ్రమను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంస్థలో సల్ఫర్ రవాణాకు అనుమతి మంజూరు చేయాలని యాజమాన్యం కోరిన నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్టు ఆర్డీవో తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా పరిశ్రమలో సల్ఫర్ నిల్వ చేసే ప్రాంతాలు, సరుకు ఎగుమతి, దిగుమతి సదుపాయాలు, రవాణా మార్గాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక ఏర్పాట్లు మరియు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే చర్యలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. రవాణా సమయంలో ప్రజలకు, పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆర్డీవో ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని శాఖల నివేదికలు, సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే రవాణా అనుమతిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కొవ్వూరు తహసీల్దార్ దుర్గాప్రసాద్, సంస్థ ప్రతినిధులు, రెవెన్యూ మరియు భద్రతా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరికిరేవుల లో జగన్నాథ రథోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామంలో స్వామి వివేకానంద యూత్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణ చైతన్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ బలభద్ర స్వామి, శ్రీ సుభద్రాదేవి దివ్య విగ్రహాలతో శ్రీ జగన్నాథస్వామి రథోత్సవాన్ని బుధవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రథయాత్ర గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభమై ప్రధాన వీధులలో రథాన్ని తీసుకువెళ్లారు . రథయాత్ర భక్తుల హరినామ సంకీర్తనలు మధ్య వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని రథాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలు రకాల స్వీట్లు శ్రీ జగన్నాథ స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించి, విచ్చేసిన భక్తులందరికీ మహా ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

పనుల ప్రణాళిక, నిర్వహణపై

బల్దియా అధికారులకు.

ఎస్ఎస్ఆర్ కన్సల్టెంట్స్ ప్రజెంటేషన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నిర్మాణాలు, కూల్చివేతల ద్వారా ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించి, పునర్వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు నగర పరిశుభ్రతను మెరుగుపర్చే లక్ష్యంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 150 టన్నుల (TPD) సామర్థ్యం గల కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్పై బుధవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో సాంకేతిక సెమినార్ నిర్వహించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఎస్ఆర్ కన్సల్టెంట్స్ సంస్థ ప్రతినిధులు ప్లాంట్ రూపకల్పన, నిర్వహణ విధానం, మౌలిక సదుపాయాలు, సాంకేతిక ప్రమాణాలు, వ్యర్థాల సేకరణ, ప్రాసెసింగ్, పునర్వినియోగం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ప్రత్యేకంగా 15 పట్టణ స్థానిక సంస్థల (ULBs) పరిధిలో ఉత్పత్తి అయ్యే నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను ఈ ప్లాంట్‌కు తరలించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేసే విధానాన్ని వివరించారు. ప్లాంట్ ద్వారా తయారయ్యే పేవర్ బ్లాక్స్, ఇంటర్‌లాకింగ్ టైల్స్, కర్బ్ స్టోన్స్, అగ్రిగేట్లు, ఇసుక ప్రత్యామ్నాయ పదార్థాలు వంటి నిర్మాణ సామగ్రిని తిరిగి వినియోగించే అవకాశాలపై వివరించారు. ఈ ప్లాంట్‌ను వరంగల్ నగరం పైడిపల్లి డంప్‌యార్డు పరిధిలోని ఏడు ఎకరాల స్థలంలో రోజుకు 150 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా క్లస్టర్ విధానంలో 15 యూఎల్‌బీలకు సేవలు అందించే సిడడి వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్గా నిలవనుంది. ఈ సందర్భంగా కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ, నిర్మాణ వ్యర్థాలను విచక్షణారహితంగా రోడ్ల పక్కన, నాలాల్లో, ఖాళీ స్థలాల్లో వేయడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు నగర సుందరీకరణకు ఆటంకం కలుగుతోందన్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో నిర్మాణ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా డంప్‌యార్డులకు చేరే వ్యర్థాల పరిమాణం గణనీయంగా తగ్గుతుందని, పర్యావరణ కాలుష్యం నియంత్రణతో పాటు సహజ వనరుల వినియోగం కూడా తగ్గుతుందని



తెలిపారు. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన అన్ని పనులను ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కార్యాచరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు అమలులో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ ప్లాంట్ ద్వారా నగరాల్లో ఉత్పత్తి అయ్యే నిర్మాణ వ్యర్థాలను విలువైన నిర్మాణ పదార్థాలుగా మార్చడం ద్వారా సర్క్యులర్ ఎకానమీకి ప్రోత్సాహం లభిస్తుందని, డంపింగ్ అవసరం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇది ఎంతో దోహదపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజారెడ్డి, చీఫ్ ప్లానర్ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, సంతోష్‌బాబు, రవికుమార్, సంజయ్ కుమార్, రాజేష్, మున్సిపల్ హెల్త్ అధికారి రాజేష్, ఎస్ఎస్ఆర్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు, జీడబ్ల్యూఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడుప మహేష్ కుటుంబానికి మంత్రి కొండా సురేఖ పరామర్శ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఎనుమాముల 14వ డివిజన్ పరిధిలో ఇటీవల జరిగిన పెట్రోల్ దాడిలో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త అడుప మహేష్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి వారి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచిస్తూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మంత్రి వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్, రాష్ట్ర యువ నాయకులు గోపాల నవీన్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..



# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన

వరంగల్ బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు నిర్వహించడానికి నగరానికి చేరుకున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఎన్ ఐ టి అతిథి గృహం లో స్వాగతం పలికి పూల మొక్కను అందజేసిన బల్దియా కమిషనర్ టి.వెంకన్న.



# శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాఖంబరి నవరాత్రుల్లో భాగంగా

ఎనిమిదవ రోజు

ఉగ్రప్రభా,త్వరితామాత

రూపాలతో దర్శనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి ఉగ్రప్రభా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని త్వరితామాత గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. అమ్మవారి విభూతియైన ఈ ఉగ్ర ప్రభా మాతకే ప్రత్యంగిరా అను నామాంతరం కూడా ఉంది. ప్రళయకాలమునందలి అగ్నితో సమములగు శరీరకాంతులతో ప్రకృతిని, ప్రాణికోటిని బాధించే శక్తులను ఈ మాత నుండి ప్రజ్వల్లిల్లే ప్రళయకాలాగ్ని వంటి జ్వాలలు సంహరిస్తాయి. పాడిపంటలకు కీడు తలపెట్టు అసురీశక్తులను నశింపజేస్తుంది. జన్మజన్మాంతరములనుండి సంక్రమించిన పాపం వల్ల భూతగణముచే పీడింపబడుచున్న జీవుల పాపమును నశింపజేసి మనుష్యులను పీడిస్తున్న అసురీ శక్తులను దూరం చేసి కాళికా భక్తులకు వరాలిస్తుంది ఈ మాత. సకల విధముల అభయమును ప్రసాదించి భక్తుల మనోరథములీడేరుస్తుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.





# టీఎస్‌సీపీఎస్‌ఈయూ జనజాగరణ బస్సు యాత్ర

పోస్టర్ ఆవిష్కరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఓపీఎస్ సాధనే లక్ష్యంగా జులై 11 తేది నుండి భద్రాద్రి నుండి మెదలైన జన జాగరణ యాత్ర ఈ నెల 29వ తేదిన వరగంల్ కి చేరుకుటుంది. ఈ కార్యక్రమాని సంబదిచిన జనజాగరణ బస్సు యాత్ర పోస్టర్‌ను నేడు అనంతలక్ష్మీ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా వైస్ ప్రెసిండెంట్ పల్లె ఉదయ్ హాజరైనారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జనజాగరణ బస్సు యాత్రను విజయవంతం చేయడానికి ఉద్యోగులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జూలై 29న వరంగల్ లో జరిగే జనజాగరణ బస్సు యాత్రలో వరంగల్ జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా నిర్వహక కార్యదర్శి చాతరబోయిన మధుసూధన్ ఉద్యోగులు డా.శ్రీకష్ణ, విజయ్, కళ్యాణ్, సాంబమూర్తి, కుమారస్వామి, రమేష్, మహేష్, దేవరాజ్, మల్లేషం, నవీన్, కిషన్, సారంగం, చరణ్, సంతోష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




# ఢిల్లీ జంతర్ మంతర్ లో నీట్ పేపర్ లీకేజీ పై

నిరసన తెలుపుతున్న విద్యార్థుల పై లాఠీ నిరసిస్తూ.

తూర్పు నియోజకవర్గంలోని తెలంగాణ జంక్షన్ రోడ్డు లో

పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణుల నిరసన ధర్నా కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కొండా దంపతుల ఆదేశం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా గోపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ

తెలంగాణ జంక్షన్ లో రోడ్డుమీద ధర్నా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది నీట్ విద్యార్థుల మీద ఢిల్లీలోజంతర్ మంతర్ దగ్గర ఢిల్లీ పోలీసులు లాటి చార్జ్ చేయ డాన్ని నిరసిస్తూ ఏఐసిసి అగ్ర నేత పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ, మల్లికార్జున కార్గే, కెసి వేణుగోపాల్ లను పార్లమెంట్ లో మాట్లాడే అవకాశం ఇవ్వకుండా గొంతు నొక్కడంతో ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి ముట్టడికి వేస్తున్న తరుణంలో ఢిల్లీ పోలీసులు అక్రమ అరెస్ట్ లను లాఠీ చార్జి చర్యలను నిరసిస్తూ తెలంగాణ జంక్షన్లో పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు ఈ యొక్క ధర్నా కార్యక్రమం బందోబస్తులో ఏసీపి రమణ కుమార్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ రమేష్ మిల్స్ కాలనీ పోలీసులు బందోబస్తు నిర్వహించి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజును వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ను పోలీసులు పక్కకు జరిపి రోడ్డుమీద ఉన్న మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులను పక్కకు జరిపి రోడ్డు క్లియర్ చేయడం జరిగింది సుమారు వెయ్యి మంది ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై

పార్లమెంట్ ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం (చీఖీూా) అమలుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్లో ప్రశ్నించారు. జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారో, అలాగే ఆహార ధాన్యాల కేటాయింపు మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ఎంపీ డా.కడియం కావ్య వివరాలు కోరారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతీభాయ్ బంభానియా లిఖితపూర్వక వివరణ ఇచ్చారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 4,51,376 మంది లబ్ధిదారులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఉచిత ఆహార ధాన్యాలు పొందుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు గుర్తించిన లబ్ధిదారుల ఆధారంగా కేంద్రం నిర్దేశించిన పరిమితుల మేరకు ఆహార ధాన్యాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల ఆహార ధాన్యాలు, ప్రాధాన్య కుటుంబాల (పీహెచ్‌హెచ్) కింద ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆహార భద్రత అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలనేదే తన లక్ష్యం అన్నారు. ఆహార ధాన్యాల కేటాయింపులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగితే తగిన విధంగా కేటాయింపులు పెంచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

## ఆర్ట్స్ కళాశాలలో దాశరథి జయంతి వేడుక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల 101వ జయంతి వేడుకలను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, మహాకవి దాశరథి తెలంగాణ సాహిత్యానికి, సంస్కృతికి, స్వేచ్ఛా భావాలకు చిరస్థాయిగా నిలిచిన మహోన్నత కవిగా కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ప్రజా చైతన్యానికి ఆయుధంగా మలిచిన గొప్ప విప్లవ కవి దాశరథి అని పేర్కొన్నారు. ఆయన రచనలు యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, మానవతా విలువలను పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి దాశరథి సాహిత్యాన్ని అధ్యయనం చేసి ఆయన ఆశయాలను జీవితంలో ఆచరించాలని సూచించారు.

అనంతరం అధ్యాపకులు దాశరథి జీవితం, సాహిత్య ప్రస్థానం, తెలంగాణ సమాజంపై ఆయన చూపిన ప్రభావాన్ని వివరించారు. ఆయన కవిత్వం స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రజల్లో బలంగా నాటిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## డిమాండ్లు నెరవేర్చకపోతే ఆగస్టు 4 నుంచి నిరవధిక సమ్మె

**15 రోజుల సమ్మె నోటీసు సమర్పించిన.**

**తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (AYUSH HS,PG-JAC) ఆధ్వర్యంలో అనంత లక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద టీచింగ్ హాస్పిటల్, వరంగల్‌కు చెందిన హౌస్ సర్జన్స్ (ఇంటర్న్స్) బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కి ఆసుపత్రి సూపరింటెండెంట్ కి 15 రోజుల సమ్మె నోటీసును అధికారికంగా సమర్పించారు. గత పది సంవత్సరాలుగా ఆయుష్ హౌస్ సర్జన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్ల స్టైపెండ్ పెంపు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడం, సంబంధిత ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించడం, ఆరోగ్య శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ ఆయుష్ తదితర అధికారులను కలిసి సమస్యను వివరించడం జరిగినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోబడలేదని కమిటీ తెలిపింది. ప్రస్తుతం హౌస్ సర్జన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్లకు చెల్లిస్తున్న స్టైపెండ్ 2016లో నిర్ణయించిన స్థాయిలోనే కొనసాగుతోంది. గత పదేళ్లలో జీవన వ్యయం, వసతి, ఆహారం, ప్రయాణం, విద్యా సంబంధిత ఖర్చులు, ఇతర నిత్యావసర వ్యయాలు గణనీయంగా పెరిగినప్పటికీ స్టైపెండ్‌లో ఎలాంటి పెంపు జరగకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరంతరం రోగులకు సేవలందిస్తున్నామని కమిటీ పేర్కొంది. ఈ నేపథ్యంలో అలోపతి వైద్య విద్యార్థులకు అమలులో ఉన్న విధంగానే ఆయుష్ హౌస్ సర్జన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్లకు కూడా సమాన స్టైపెండ్ అమలు చేయాలని కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ ఉద్యమానికి కళాశాలలోని అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కూడా తమ పూర్తి మద్దతు ప్రకటించారు. భవిష్యత్తులో తామే హౌస్ సర్జన్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్లుగా సేవలందించనున్నందున, ఈ సమస్య పరిష్కారం భవిష్యత్ తరాల ప్రయోజనాలకు కూడా అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు.

ప్రభుత్వం ఈ 15 రోజుల నోటీసు గడువులోగా సానుకూల నిర్ణయం తీసుకుని స్టైపెండ్ పెంపుపై ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. లేనిపక్షంలో 2026 ఆగస్టు 4వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆయుష్ వైద్య కళాశాలలు మరియు ఆసుపత్రులలో హౌస్ సర్జన్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్లు నిరవధిక సమ్మె చేపడతారని కమిటీ ప్రకటించింది. అనేక సంవత్సరాలుగా ప్రజాస్వామ్యబద్ధంగా చేసిన వినతులు, చర్చలు, విజ్ఞప్తులకు స్పందన లభించకపోవడంతో చివరి మార్గంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కమిటీ స్పష్టం చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో డా. శేషు, డా. రోహిత్ బస్రే, డా. సంగమేశ్వర్ రెడ్డి, డా. వంశీ, డా. వినయ్, డా. భావన, డా. ప్రణీత, డా. అమూల్య పాల్గొన్నారు.






## విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతానికి కీలక అడుగు

**రూ..15.4 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన.**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం, ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు మరియు రిటైర్డ్ ఐపిఎస్ కె ఆర్ నాగరాజు గార్లు పాల్గొని బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అభివృద్ధి పనులను ప్రారంభోత్సవ చేశారు. వీరితో పాటు వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజాపాయ్, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, డి ఎఫ్ ఓ నికిత, సెంట్రల్ జోన్ డీసీపీ ధారా కవిత లు పాల్గొన్నారు. ములుగు రోడ్డులోని తెలంగాణ ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (౦+చీ ౧ాణజూ) సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయ ప్రగతి భవనం ప్రారంభం, నూతన జిల్లా స్టోర్స్ యూనిట్‌ను మంత్రులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు వినియోగదారులకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించడంలో ఈ నూతన భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని ఉప ముఖ్య మంత్రి వర్యులు తెలిపారు. జిల్లాలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడతాయని దేవాదాయ మరియు అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు వరంగల్ జిల్లా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి రవాణా మరియు బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నరు. ఈ సందర్భంగా మొత్తం రూ. 15.4కోట్ల వ్యయంతో నిర్మించిన నిర్మించ తల పెట్టినా పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు.

వాటిలో:

వరంగల్ సర్కిల్ కార్యాలయం విద్యుత్ ప్రగతి భవన్ -- రూ. 2.2 కోట్లు

వరంగల్ స్టోర్స్ యూనిట్ -- రూ. 3.00 కోట్లు

33/11 కెవి ఇంటర్ లింక్ లైన్ - 4.10 కోట్లు

ఖిలా వరంగల్ సబ్ స్టేషన్ -- రూ. 3.5 కోట్లు

కలెక్టరేట్ సబ్ స్టేషన్ -- 33/11 రూ. 2.6 కోట్లతో నిర్మించిన నిర్మించ తలపెట్టిన పనులకు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేయడం జరిగింది. అనంతరం విద్యుత్ ప్రగతి భవనం లో హరితహారం లో భాగంగా మంత్రులు, జిల్లా కలెక్టర్లు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఎస్ ఇ ఆనందం, ,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల, కళాశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన

**కాజీపేట ట్రాఫిక్ పోలీసులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అదనపు డీసీపీ (ట్రాఫిక్) రాయల ప్రభాకర్ రావు, ఏసీపీ (ట్రాఫిక్) టి. సత్యనారాయణ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీసులు ఆదాలత్ సెంటర్ వద్ద పాఠశాల, కళాశాల బస్సులపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ (డీడీ) తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 5.00 గంటల నుంచి 6.00 గంటల వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 28 స్కూల్, కాలేజ్ బస్సులను పరిశీలించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ , సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో "పోషకాహారం -- ఆరోగ్యకర జీవనానికి పునాది" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సమతుల్య పోషకాహారం ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మూలాధారమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని ఆమె తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం వివేన్ ఫిట్‌నెస్ సెంటర్‌కు చెందిన వినాయక్, మాధవి మాట్లాడుతూ, నేటి జీవనశైలిలో పోషకాహారం ప్రాధాన్యం, సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరం, శరీరానికి అవసరమైన పోషక పదార్థాలు, క్రమబద్ధమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి విద్యార్థులకు వివరించారు. శీతల పానీయాలు, అతిగా శుద్ధి చేసిన ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి, పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతో రైతాంగానికి తీవ్ర నష్టం

**అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించాలి.**

**రైతుల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి.**

**రైతు సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నిరసన రాస్తారోకో.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతో దేశీయ వ్యవసాయం దివాలా తీసి రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతారని తక్షణమే ఆ ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ కుసుంబా బాబురావు రాచర్ల బాలరాజు చుక్క మొగిలి సుదమల్ల భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నిరసన రాస్తారోకో చేపట్టి పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని అందులో భాగంగానే అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నదని ఈ ఒప్పంద అమలు అయితే దేశంలోని రైతాంగం దివాలా తీయడం ఖాయమని ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన మోడీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అమెరికా లాంటి దేశాల నుంచి పత్తి మొక్కజొన్న సోయాబీన్ పాల ఉత్పత్తులు దిగుమతి చేసుకోవడం ఆందోళనకరమన్నారు. దేశీయ రైతులు అందించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయకుండా ఉత్పత్తి ఖర్చులు పెంచి సన్నా చిన్నకారు రైతులను వ్యవసాయం నుంచి దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు విడనాడి అమెరికాతో స్వేచ్ఛ వానిచే ఒప్పందాలను ఉపసంహరించుకొని రైతులకు అనుకూల విధానాలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే ఢిల్లీ తరహా రైతాంగ ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు నర్ర ప్రతాప్ ముక్కెర రామస్వామి మాలోతు సాగర్ సుంచు జగదీశ్వర్ ఓదెల రాజన్న మైదం పాణి అప్పనపురి నర్సయ్య వినోద పూలమ్మ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ‘స్నేహితుల కొరత’.

స్నేహితుల కరువు!

ఇప్పుడు ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ‘స్నేహితుల కొరత’. ఇది నిజం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




1960లలో ఒక వ్యక్తికి సగటున 100 మంది వరకు సన్నిహిత స్నేహితులు ఉండేవారట. 1990ల నాటికి ఆ సంఖ్య 50కి పడిపోయింది. 2020 వచ్చేసరికి అది 10కి చేరింది. ఇప్పుడు ఒక్క నిజమైన స్నేహితుడు దొరకడమే గగనంగా మారింది. ఇటీవలి సర్వే ప్రకారం మన దేశంలో 12% మందికి చెప్పుకోదగ్గ స్నేహితుడే లేడట.

ఒకప్పుడు రోజుకు కనీసం గంటసేపు స్నేహితులతో ముఖాముఖిగా గడిపేవాళ్లు ఇప్పుడు 35 నిమిషాలు. మనసు విప్పి మాట్లాడే మనుషుల సంఖ్య తగ్గింది.

1: స్నేహితులు లేని ఒంటరితనం రోజుకు 20 సిగరెట్లు తాగినంత ప్రమాదకరమని పరిశోధనలు చెబుతున్నాయి. ఒత్తిడి, డిప్రెషన్ వారిని చుట్టుముడతాయి.

2: మంచి స్నేహితులున్నవారిలో రక్తపోటు, గుండె జబ్బులు చాలా తక్కువగా వస్తున్నాయట. 3: స్నేహితులు తోడుంటే ఆహ్లాదంగా ఉంటుంది. కలిసి వ్యాయామం చేయడం, ఆటలు ఆడడం, కొత్త పనులు చేయడం సులభమవుతుంది. సాంగత్యం రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

స్నేహం ఊరికే పుట్టుదు. దానికి సమయం కావాలి. స్నేహం కుదిరాక నిలుపుకోవడానికి రోజూ కాస్త సమయం కేటాయించాలి. మొక్కకు నీళ్లలా, స్నేహానికి ‘కబుర్లు’ అవసరం.

1: ఆఫీస్ స్నేహాలు అవసరాల వరకే, బాహ్య పలకరింపులే.

2: సోషల్ మీడియా స్నేహాలు చాలావరకు కాలక్షేపాలే.

3: బార్ ఒ రెస్టారెంట్ స్నేహాలు కబుర్లు, నవ్వులు మత్తు దిగిపోతే మాయం.

స్నేహబంధాలు తగ్గిపోవడానికి కారణం సమయం లేకపోవడం.

డబ్బు సంపాదించే యంత్రాల్లా మారిపోయాం. బంధాలను నిలుపుకోవడం మర్చిపోయాం.

**ఇప్పుడైనా మేలుకోండి:**

1: రోజులో 15 నిమిషాలైనా స్నేహితులకి ఫోన్ చేయండి. వారంలో ఒకసారైనా కలవండి.

2: క్వాలిటీ టైమ్ ఇవ్వండి: కలిసినప్పుడు మనసుపెట్టి మాట్లాడండి.

3: కొత్త స్నేహాలను పెంచుకోండి: మనుషులతో మాట కలపండి.

4: ఉన్న స్నేహాలను కాపాడండి: చిన్న చిన్న మనస్పర్థలకు స్నేహాన్ని వదులుకోకండి. ‘సారీ’, ‘థ్యాంక్స్’ చెప్పడానికి వెనకాడకండి.

చివరి శ్వాస వరకు మనతో నడిచేది మంచి స్నేహితులు మాత్రమే. చాలాకాలంగా మాట్లాడని ఫ్రెండ్ కి మెసేజ్ పెట్టండి. ఫోన్ చేయండి స్నేహాన్ని బతికించుకుందాం.

## నాలాల అభివృద్ధి, స్మశానవాటిక, భద్రకాళి బండ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ నగరంలో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ముందుగా వరంగల్ పరిధిలోని ఉర్సుగుట్ట సమీపంలోని హిందూ స్మశానవాటికను సందర్శించి అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం శివనగర్ అండర్‌బ్రిడ్జి సమీపంలోని నాలాను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలాల నిర్వహణ, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి నిల్వలు, మురుగు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.తదుపరి భద్రకాళి బండ్ సమీపంలోని నాలాతో పాటు భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, గడువులు, ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని స్పష్టం చేశారు. నగరాభివృద్ధికి సంబంధించి చేపడుతున్న ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. వర్షాకాలంలో నీటి పారుదల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా నాలాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్‌బాబు, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ అరెస్టుపై కదంతొక్కిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...





**- విద్యార్థులపై లాఠీ ఛార్జ్,కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్..**

**- గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ..**

హుజురాబాద్ టౌన్, జూలై 22నీలగిరి వార్త

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేపర్ లీకులు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని,శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి,విద్యార్థులకు మద్దతుగా లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీనీ అరెస్ట్ చేయడం దుర్మార్గమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,చొప్ప ఒదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం లోని గాంధీనగర్ కార్ఖానా గడ్డ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమా నికి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,గ్రంథాలయ ఛైర్మెన్ సత్తు మల్లేశం,సుడా మాజీ ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర అధ్యక్షుడు అంజన్ కుమార్,కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి యువత ప్రధాన బలమని చెప్పిన ప్రధాని మోదీ ఆ యువతపై దాడి చేయించడం సమంజ సంకాదని ,వారి పక్షాన కోట్లాడుతున్న ప్రతిపక్ష నేత లను అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నిం చారు.భేషరతుగా నీట్ ఎగ్జామ్ పేపర్ లేకు సంబంధించి వ్యవహారంపై పార్లమె ంట్ లో చర్చ జరగాలని,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చే యాలని అన్నారు.అనంతరం గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీయగా,పార్టీ శ్రేణులు భారీ గా పాల్గొని బీజేపీ అవలంభిస్తున్న తీరు పై వ్యతిరేక నినాదాలు చేశా రు.స్థా నికంగా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఈ విషయంపై పార్లమె ంట్ లో చర్చ జరపాలని డిమాం డ్ చేశా రు.ఈ కార్యక్రమంలో హుజురా బాద్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చందంపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన నల్గొండ ఎస్ పి శరత్ చంద్ర పవర్

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

ప్రజలకు చట్టపరమైన సేవలు అందించడం కోసం పోలీస్ శాఖ పనిచేస్తుందని నలగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం చందంపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, రికార్డులు, ఆయుధాలు, వర్టికల్స్ పనితీరును,వివరాలను పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సేవలు అందించడంతోపాటు కోర్టు వివాదంలో ఉన్న కేసులు పెండింగ్ కేసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు సీఐ బీసన్న, ఎస్సై లోకేష్ , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు...

జమ్మికుంట, నీలగిరి వార్త జూలై 22..

కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్, ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో ఉన్న శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా కొమ్ము నరేష్ 8 వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్,జవాజి అనిల్, మాట్లా డుతూ . మాజీ ఎంపీ వినోద్ కుమార్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కలిసి క్రియాశీల పాత్ర పోషించారని అన్నారు. ప్రజాసేవకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ సామాజిక సంక్షేమానికి కృషి చేశారని కొనియాడారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న పిల్లల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.పాఠశాల నిర్వాహకులు సూత్రం బుచ్చి రాములు, మాట్లాడుతూ. జన్మదిన వేడుకలను నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్వి నాయకులు చింతల కౌశిక్, శ్రీనివాస్,



గురుకుంట్ల మధుకర్, మేకల రవీందర్, శివకుమార్, సన్నీ, సంపత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడి

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై పోలీసుల చర్యలు, అరెస్టుకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్‌భవన్ ముట్టడి. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ వైపు వెళ్తున్న షబ్బీర్ అలీని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష స్వరాన్ని అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. పరీక్షలపై నమ్మకం కోల్పోయి ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, వారికి తగిన ఆర్థిక సహాయం మరియు పూర్తి స్థాయి మద్దతు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను, విద్యార్థుల భవిష్యత్తును, యువత ఆవేదనను దేశం ముందుకు తీసుకువస్తున్నారని, అలాంటి నాయకుడిని అరెస్టు చేయడం ద్వారా నిజాలను దాచలేరని షబ్బీర్ అలీ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలపై తన పోరాటాన్ని ఎప్పటికీ ఆపదని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కామారెడ్డి మున్సిపల్ ఎజెండాపై బిజెపి కౌన్సిలర్ల అభ్యంతరం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 49 వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని మరియు గురువారం నిర్వహించబోయే మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఎజెండా లోని అంశాలు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసేలా ఉన్నాయని వాటిపై అభ్యంతరం తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్ కి బీజేపీ కౌన్సిలర్ లు డిసెంట్ నోట్ (అభ్యంతర పత్రం) అందజేయటం జరిగింది.



# "సర్" ప్రక్రియపై అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పొడగించిన" సర్ " ప్రక్రియ గడువును ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు ఆర్డీఓ విజ్ఞప్తి! ఎన్నికల సంఘం విధించిన గడువు లోపున "సర్"ప్రక్రియ సంపూర్ణంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని బీఎల్ఓ, బీఎల్ఏ లకు ఆర్డీఓ విజ్ఞప్తి !
కే ఎస్.బి.కుమారి
ఆర్డీఓ వేములవాడ
"సర్" స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కార్యక్రమం పటిష్టవంతంకై పారదర్శకతకై సంపూర్ణవంతం కై విజయవంతంకై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎన్నికల సంఘం పొడగించిన 10 రోజుల గడువు ఆగస్టు 3 వ తేదీతో ముగిస్తున్నందున ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని,అమూల్యమైన ఓటును సద్వినియోగ పరుచుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా బీఎల్ఓలు మరియు బీఎల్ఏ లు తీవ్రంగా కృషిచేయాలని అఖిలపక్ష నేతల సమీక్ష సమావేశంలో ఆర్డీఓ కే.ఎస్.బి.కుమారి అన్నారు.వేములవాడ నియోజకవర్గంలో మొత్తం 2,29,132 మంది ఓటర్లకు గాను నేటి వరకు 1,94,433 మంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారని 84.86 శాతం ఓటరు నమోదు జరిగిందని, "సర్"గడువు ముగిసే లోపున అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని ఆర్డీఓ అన్నారు.సమావేశంలో అఖిలపక్ష నేతలు పొలాస నరేందర్, మైలారం రాము పిస్నింటి హన్మాండ్లు చింతలకోటి రామస్వామి గౌడ్ శ్రావణ్ ఎన్నికల జూనియర్ అసిస్టెంట్ తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు ఘనంగా నిర్వహణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు--2026 ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించారు. ఎన్నికల ప్రక్రియను పాఠశాల యాజ మాన్యం పారదర్శకంగా నిర్వహించింది. పోలింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో విద్యార్థులు వరుసలో నిలబడి ఓటు హక్కును వినియోగించారు. ఎన్నికల నిర్వహణను ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు మరియు ఎన్నికల కమిటీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు శ్రీ వెంకటేష్ మాట్లాడు తూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని, విద్యార్థులు బాధ్యతాయుత నాయకులను ఎన్నుకునే అలవాటు చిన్నప్పటి నుంచే పెంపొం దించుకోవాలని అన్నారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, ఇటువంటి ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, నిర్ణయ సామర్థ్యం, ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు, ఓటు హక్కును వినియోగించిన ప్రతి విద్యార్థికి పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.



# ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బావుసాయిపేట గ్రామంలో BRS పార్టీ నాయకులతో చల్మెడ లక్ష్మీనరసింహారావు కేక్ కట్ చేసి మాజీ ఎంపీ వినోద్ కుమార్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు
కరీంనగర్ పార్లమెంట్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసికేక్ కట్ చేసి వినోద్ కుమార్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కేక్ కట్ చేసి వినోద్ కుమార్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట మండల సీనియర్ నాయకులు సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవయ్య బావుసాయిపేట ఉప సర్పంచ్ తిక్కల నవీన్ కుమార్ ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా సిరిసిల్లలో కాంగ్రెస్ ధర్నా..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల పట్టణంలోని గాంధీచౌక్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుల అరెస్టులు, శాంతియుత నిరసనలకు అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, నిరసన తెలిపే హక్కును అణచివేయడం సమంజసం కాదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి**

**ఎన్‌టిఏను రద్దు చేయాలి**

**SFI ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో నిరసన**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మల్లారపు ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నీట్ విద్యార్థులకు న్యాయం జరగాలని జంతర్మంతర్ దగ్గర నీట్ విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి దాడులను ఖండిస్తూ విద్యార్థులతో కలిసి నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాలు దేశంలోని సుమారు 22 లక్షల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నటువంటి విధంగా ఉన్నాయని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షలకు సంబంధించిన విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా, కేంద్ర ప్రభుత్వం పోలీస్ బలగాలను వినియోగించి టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ కెనాన్లు ప్రయోగించి, లాఠీ ఛార్జ్ చేయడం అత్యంత దారుణమని ఖండించారు. విద్యార్థులపై ఇలాంటి అణిచివేత చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తమ హక్కుల కోసం ప్రశ్నించే యువతను బలవంతంగా అణచివేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడడం బాధాకరమని పేర్కొంటూ, గాయపడిన వారందరికీ తక్షణమే నాణ్యమైన వైద్యం అందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, వారి గొంతును నొక్కివేయడానికి ప్రయత్నించడం తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అలాగే నీట్ పరీక్షలను ఎన్‌టిఏ ద్వారా కేంద్రీకృతంగా నిర్వహించడం వల్ల పలు సమస్యలుఉత్పన్నమవుతున్నాయని, ప్రతి రాష్ట్రం తమ రాష్ట్రంలోనే పరీక్షలను నిర్వహించేలా అధికారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఏను పూర్తిగా రద్దు చేసి పారదర్శకమైన, విద్యార్థులకు అనుకూలమైన వ్యవస్థను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రిని భర్తరాఫ్ చేయాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ దేశ రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రషీద్ రిషి, మనోజ్, భువనేశ్వర్ నిఖిల్, చందు, చరణ్, అరుణ్ వినయ్, శ్రీశంక్, లవేశ్వర్ సాయి, తౌహీద్ తదితరులు పాల్గొన్నారు.



## వరలక్ష్మినగర్ కాలనిలో చినుకు పడితే రోడ్డు చిత్తడే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణంలోని 13వ వార్డు పరిధిలో వరలక్ష్మి నగర్ కాలని లో పరిస్థితి టూ వీలర్ పోయే పరిస్థితి లేదు అని తెలిపారు తీవ్ర ఇబ్బంది లో వరలక్ష్మి నగర్ కాలని ప్రజలు ప్రభుత్వం పట్టించుకోవాలని కాలనీ వాసులు తెలిపారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 13 వ వార్డు పరిధిలో వరలక్ష్మి నగర్ కాలని లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది వరలక్ష్మి నగర్ కాలని లో దాదాపు 100 వరకు పై బడి ఉన్న కుటుంబలు కలిగి ఉన్న రోడ్డు మార్గం చాలా బురదగా మారింది అని కాలని ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు చిన్న వానలకే రోడ్ బురదగా మరి టూ వీలర్ పోయే పరిస్థితి లేదు అని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం మున్సిపల్ వాళ్లు పట్టించుకొని రోడ్డు మార్గం జజ రోడ్ వెయ్యాలని ప్రస్తుతం కనీసం మొరం పోసి రోడ్డు ను బాగుచేయాలని వరలక్ష్మీ నగర్ కాలని ప్రజలు కోరుతున్నారు.







## అచ్చన్నపల్లి గ్రామంలో "సర్ " కార్యక్రమం పని తీరును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ అధ్యక్షులు సోయినేని కరుణాకర్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని గ్రామంలో పీసీసీ డిసిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎవరి ఓట్లు తొలగించకుండా చూడాలని బుధవారం రోజున అచ్చున్నపల్లి గ్రామంలో సర్ కార్యక్రమం పనితీరును దీూా ని అడిగి తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఈ కార్యక్రమంలో బిఎల్ఎ దానే వేణు సర్పంచ్ నమిలికొండ శంకర్ మాజీ సర్పంచ్ దానే కొమురయ్య. మాజీ సర్పంచ్ మల్లారెడ్డి గున్నల మల్లేశం లెక్కె లచ్చయ్య రమేష్ నమిలకొండ పోచయ్య కుక్కల కొమురయ్య లక్కే మల్లయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేములవాడ పట్టణంలోని సుబ్రమణ్య నగర్ భవానీనగర్ లో మున్నూరు కాపు కుటుంబల ఆద్వర్యంలో బద్దిపోచమ్మ అమ్మ వారికి ఘనంగా బోనాలు

**పోచమ్మ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని పాడి పంటలు పండాలని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సుబ్రమణ్య నగర్ మరియు భవానీనగర్ లో 262 మున్నూరు కాపు కుటుంబల ఆద్వర్యంలో బద్దిపోచమ్మ అమ్మ వారికి ఘనంగా బోనాలు నిర్వహించారు సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మహిళలు మున్నూరు కాపు కుటుంబల సభ్యులకు పోచమ్మ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని పాడి పంటలు పండాలని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు ఇచట మున్నూరు కాపు సంఘ నాయకులు సభ్యులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు రామతీర్థం మాధవి రాజు ఇప్పపూల మమత అజయ్ రామతీర్థం కళ్యాణి హరీష్ మున్నూరు కాపు సంఘ నాయకులు మాజీ వైస్ చైర్మన్ బింగి మహేశ్ కోయినేని బాలయ్య శ్రీనివాస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ్రాూా గోలి శ్రీనివాస్ మహిళలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు









# "కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి"

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కార్మికుల మనోవికాస సదస్సులో సైకాలజిస్ట్ పున్నంచందర్ పిలుపు కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ అన్నారు. మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈరోజు సిరిసిల్ల గణేష్ నగర్‌లో కార్మికులకు మనోవికాస సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ మాట్లాడుతూ.. కార్మికులు కుటుంబ బాధ్యతలు, ఆర్థిక సమస్యలు, పని ఒత్తిడి కారణంగా తమ ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపడం లేదన్నారు.ప్రస్తుతం అనేక మంది కార్మికులు జీవనశైలి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), అధిక బరువు, గుండె సంబంధిత వ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. శారీరకంగా కష్టపడి పనిచేసే కార్మికులు కూడా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.కార్మికులు క్రమం తప్పకుండా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని, ఉప్పు మరియు చక్కెర వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పొగాకు, గుట్కా, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.అలాగే ప్రతిరోజూ తగినంత నిద్ర, విశ్రాంతి తీసుకోవడంతో పాటు, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం, శ్వాసాభ్యాసాలు, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలుపుతూ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే వారు తమ కుటుంబాలను సంతోషంగా చూసుకోవడంతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కాగలరు పున్నంచందర్ అన్నారు.మానసిక సమస్యలు ఎదురైనప్పుడు మనోవికాస కేంద్రాన్ని సంప్రదించి సరైన చికిత్స, కౌన్సెలింగ్ పొందాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ సిబ్బంది, బూర శ్రీమతి, కొండ ఉమ, రాపెల్లి లత మరియు కార్మికులు పాల్గొన్నారు.





## కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

**ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి,ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి తదితరుల నాయకులు ఉన్నారు.



## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకోవాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పులి పద్మ, పీసరి శిరీషకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెట్టారు? ఫోటోలు ఆన్లైన్లో అప్ లోడ్ చేస్తున్నారా? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా అని ఆరా తీశారు. ఎప్పటిలోగా ఇండ్లు పూర్తి చేస్తారో అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని, లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి లబ్ధిదారుల ఇబ్బందులు దూరం చేయాలని ఆదేశించారు.

బోర్ వెల్ రీచార్జ్ పనులకు శ్రీకారం

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని కమ్యూనిటీ హాల్ వద్ద బోర్ వెల్ రీచార్జ్ పనులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శ్రీకారం చుట్టారు. బోర్ వెల్ రీచార్జ్ పనుల విస్తీర్ణం, దానిలో ఏ ఏ మెటీరియల్ ఎంత వేయాలి? తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో తెలంగాణ జలసిరి కింద నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయించాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీకి నిర్ణయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని ఆదేశించారు.



# బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ కేబుల్ చోరీ కేసును ఛేదించిన రామారెడ్డి పోలీసులు

**నలుగురు నిందితుల అరెస్ట్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రామారెడ్డి పోలీసుల చాకచక్యంతో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్ చోరీ సొత్తు స్వాధీనం.

రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 156/2026, U/Sec. 331(3), 305(a) BNS కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి, బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, చోరీకి గురైన కేబుల్ వైర్ బండిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 18-07-2026న రెడ్డిపేట గ్రామ సమీపంలోని స్వయంభూశ్వరి ఆలయం వద్ద ఉన్న బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ వైర్లను చోరీ చేశారు. ఈ ఘటనపై బీఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికాం అధికారి నల్లవెల్లి శ్రీధర్ ఫిర్యాదు చేయగా రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా 22-07-2026న జగదాంబ తండా జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వస్తున్న టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు ఆపేందుకు ప్రయత్నించగా, అందులోని వ్యక్తులు పారిపోవడానికి యత్నించారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో కేబుల్ వైర్లు చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి చోరీకి గురైన కేబుల్ వైర్ బండిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.




నిందితుల వివరాలు

1. పుప్పాల కిరణ్ కుమార్, ఇసాయిపేట్, రామారెడ్డి
2. కల్లెం సతీష్
3. ..పార్టం గాబ్రియల్
4. గంగారాం

పై ముగ్గురు నిందితులు మెదక్ జిల్లాకు చెందినవారు.నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్ విధించడం జరిగింది.

ప్రభుత్వ ఆస్తుల దొంగతనాలు, విధ్వంసక చర్యలు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని రామారెడ్డి పోలీసులు కోరుతున్నారు.

# రాహుల్ గాంధీ గారి అరెస్ట్ తీవ్ర అప్రజాస్వామికం

**కామారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీల అరెస్టును కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ అరెస్టులు నూటికి నూరు శాతం అప్రజాస్వామికమని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి అద్దం పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. విద్యార్థులు, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న నీట్ పేపర్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసినందుకే అగ్రనేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు.?పేపర్ లీకేజీ ఘటనపై దేశ ప్రజలకు, లక్షలాది మంది విద్యార్థులకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం ఇలాంటి అణచివేత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.?కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణచివేయడం మానుకొని, నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటూ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.?"శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా కేంద్రం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోలేదు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది."



# శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అమరావతికి చెందిన జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులైన శ్రీ లిఖిత తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు లిఖిత మరియు వారి కుటుంబ సభ్యులకు స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి వేదాశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు పెరుక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆరుతడి పంటల సాగుపై అవగాహన సదస్సు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గ్రామ సర్పంచ్ చిలుకబాబు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపల్లి ~ాజూ ప్రవీణ్ మాట్లాడుతూ, వర్షాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. వరి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా కంది, పెసర, మినుము, సజ్జలు, వేరుశనగ, ఆముదం వంటి ఆరుతడి పంటలను సాగు చేస్తే నష్టాలు తగ్గుతాయని తెలిపారు.

వారు రైతులకు ఇచ్చిన సూచనలు:

1. నీటి వినియోగం: ఉన్న నీటితోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు వచ్చేలా ఆరుతడి పంటలను ఎంచుకోవాలి
2. ప్రభుత్వ సహాయం: ఆరుతడి పంటలకు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు, బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి
3. వ్యవసాయ శాఖ సలహాలు: వ్యవసాయ అధికారులను సంప్రదించి విత్తనాలు, ఎరువుల వాడకంపై సరైన మార్గదర్శనం తీసుకోవాలి
4. రైతు భరోసా: రైతు భరోసా నిధులను సకాలంలో సాగు పనులకు ఉపయోగించుకోవాలి

రైతులు సంఘటితంగా ఉండి, ప్రభుత్వ సూచనలు పాటించడం ద్వారా ఈ యాసంగిలో మంచి దిగుబడులు సాధించవచ్చని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో , ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ గ్రామ కార్యదర్శి కవిత అయితము అంజయ్య వార్డు సభ్యులు, రైతులు సలేంద్ర మల్లేశం, తొట్ల మల్లేశం, వేణు, లత, మెరుపుల నారాయణ, బుర్ర పరశురాములు దేవరాజ్ వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న మోదీ ప్రభుత్వం

## ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నివాసం ముందు ధర్నా చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేసిన చర్యను ఖండిస్తూ బుధవారం కామారెడ్డి పట్టణంలోని గంజ్ మార్కెట్ యార్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. గుండాలకు పోలీస్ యూనిఫామ్ వేయించి..అంతకుముందు పట్టణంలోని రైల్వే కమాన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా గుండాలకు పోలీస్ యూనిఫామ్ వేయించి రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అన్యాయమని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఈ ప్రజాస్వామ్య దేశంలో కొనసాగడానికి వీల్లేదని, ఈ విషయాన్ని ప్రతి పౌరుడు గమనించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఘనీయమైనదని, కానీ మోదీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వంలా మారిందని ఆరోపించారు. నీట్ పరీక్ష పత్రాల లీక్ తో విద్యార్థులు ఆందోళనకు గురై తమ




బాధను ప్రజాస్వామిక పద్ధతిలో నిరసన రూపంలో తెలియజేసినా దానిని సరిగా అర్థం చేసుకోకుండా టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్?పర్సన్? ఇప్ప ఉమారాణి, పట్టణ అధ్యక్షుడు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పాత పెన్షన్ సాధన ఉద్యమానికి ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలి

## టీఎస్ సిపిఎస్ఈయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం సీతాఫజ్జ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్రస్థాయి పాత పెన్షన్ సాధన ఉద్యమానికి ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం అయ్యేలా చూడాలని టీఎస్ సిపిఎస్ఈయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం సీతాఫజ్జ అన్నారు. బుధవారం అయిన కామారెడ్డి పర్యటన భాగంగా మాట్లాడారు. రాష్ట్రవ్యాప్త పర్యటనను చేపట్టనున్నట్లు సంఘం వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలను సందర్శించి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంఘ బలోపేతం, సభ్యత్వ నమోదు, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ అంశాలపై సమావేశాలు చర్చించారు.పర్యటన సందర్భంగా జిల్లా, మండల స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నారు. ఆగస్టు 23న సమస్యల భాగంగా ప్రతి ఒక్కరు చలో హైదరాబాద్కు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఎల్లారెడ్డి, మనోహర్ రావు,బాబు, శ్రీనివాస్, శంకర్ ,శేఖర్, చుక్క బాబా గౌడ్, శేఖర్ రాజులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మంత్రాలయం సిఐ. దస్తగిరి బాబు

**మంత్రాలయం జూలై 22 నీలగిరి వార్త**



మంత్రాలయం మరియు మాధవరం పోలీస్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు మంత్రాలయం సిఐ. దస్తగిరి బాబు మాట్లాడుతూ రాత్రి పూట గాని, తెల్లవారుజామున గాని బహిర్భుమికి పోయే వారు హైవే పై గాని, ఇతర రోడ్ల పైన గాని రోడ్డుకు ఇరువైపుల బహిర్భుమికి వెళ్ళరాదనీ ఇంట్లోనే వాష్ రూమ్లను ఉపయోగించుకోవాలనీ ఒకవేళ వాష్ రూమ్లు లేనట్లయితే రోడ్ లపై జాగ్రత్తగా వెళ్ళాలనీ, ఎందుకంటే రోడ్డు పైన వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి గనుక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందనీ రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా రోడ్డు దాటవలెననీ రోడ్డు ప్రక్కన ఉన్న గ్రామాల వారు పొలాలకు వెళ్ళేటప్పుడు గానీ లేదా ఇతర పనులపై నడిచి వెళ్లేవారు, చిన్నపిల్లలతో రోడ్డు పక్కన నడుస్తున్నప్పుడు జాగ్రతగా రోడ్డు పైన ఇరువైపులా చూసుకొని దాటాలని హైవే పైన వాహనములు చాలా వేగంగా వస్తుంటాయి కాబట్టి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందనీ ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగినా లేదా అంగవైకల్యం ఏర్పడిన కుటుంబం మొత్తం అన్ని రకాలుగా ఇబ్బంది పడతారుకాబట్టి మన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన తెలియజేశారు.

# ఎమ్మిగనూరులో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా..?

## టీడీపీలోకి 500 మంది చేరికపై జోరుగా ప్రచారం

**ఎమ్మిగనూరు: నీలగిరి వార్త 22**

ఎమ్మిగనూరు నియోజకవర్గ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకోనున్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ సాగుతోంది. త్వరలోనే ఒక ప్రముఖ నాయకుడి ఆధ్వర్యంలో సుమారు 500 మంది టీడీపీలో చేరనున్నారనే ప్రచారం ఊపందుకుంది. రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ చేరికలు నిజమైతే నియోజకవర్గ రాజకీయ సమీకరణాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల్లో అభివృద్ధి, సంక్షేమ అంశాలపై జరుగుతున్న చర్చలు కూడా ఈ ప్రచారానికి ఊతమిస్తున్నాయని చెబుతున్నారు. కొంతమంది రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం సాగుతోంది. అయితే, దీనిపై అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. ఇదిలా ఉండగా, ప్రతిపాదిత చేరికలు నిజమైతే ఎమ్మిగనూరు రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే, ఈ చేరికలు, వాటి సంఖ్య, వాటికి గల కారణాలపై సంబంధిత నాయకులు లేదా పార్టీ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల అధికారిక సమాచారం వచ్చే వరకు ఈ విషయాన్ని రాజకీయ వర్గాల్లో జరుగుతున్న ప్రచారంగానే పరిగణించాలి.

# న్యూ లక్ష్మీపురంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ తుది దశకు

**ముదిగొండ నీలగిరి వార్త జూలై 22.**

ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామపంచాయతీలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తుది దశకు చేరుకుంది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి దరఖాస్తు పత్రాలు నింపే ప్రక్రియను మైనార్టీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మహమ్మద్ అజ్గర్ ఆధ్వర్యంలో, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లెపొంగు రమేష్ సమన్వయంతో నిర్వహిస్తున్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు, నియోజకవర్గం, మండల బాధ్యుల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి ఇళ్లకే వెళ్లి వివరాలు నమోదు చేసి దరఖాస్తు పత్రాలు పూర్తి చేస్తున్నారు.గ్రామ కార్యదర్శి డేగల సురేష్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం నిర్ణయించిన గడువుకు ముందుగానే తుది దశకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మారుతి వీరయ్య, మహమ్మద్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా ముదిగొండలో రాస్తారోకో

**ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 22.**

ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం--కోదాడ ప్రధాన రహదారిపై అంబేద్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీక్ అంశం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జి వంటి విషయాలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.రాస్తారోకో కారణంగా కొంతసేపు ఖమ్మం--కోదాడ ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించడంతో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమెరికాతో వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలి

## రైతు, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.

**ముదిగొండ నీలగిరి వార్త జూలై 22.**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడితో ప్రధాని నరేంద్ర మోదీ కుదుర్చుకున్నట్లు ఆరోపిస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ముదిగొండలో రెండు సంఘాల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులకు అనుమతించే ఒప్పందాల వల్ల భారత రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పౌల్ట్రీ రంగంతో పాటు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు కూడా తీవ్ర సంక్షోభంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం మండల అధ్యక్షుడు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొన్నం వెంకటేశ్వరావు, పాపినేని నరసింహారావు, రైతు సంఘం మండల కార్యదర్శి కొలేటి ఉపేందర్‌రావు, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు పయ్యావుల పుల్లయ్య, పుచ్చకాయల లక్ష్మయ్య, నేమిలి సైదులు, ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్, యువజన సంఘం కార్యదర్శి మెట్ల సతీష్, నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

